## ఓటర్లకు గుడ్ న్యూస్..

ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లను అనుమతించకపోవడం ఓటర్లకు కాస్త ఇబ్బంది కలిగించే విషయం. ఆన్‌లైన్ చెల్లింపుల నుంచి అత్యవసర సమాచారం వరకు అన్నింటికీ ఫోన్లపైనే ఆధారపడే ఈ రోజుల్లో ఈ నిబంధన చాలా మందికి అసౌకర్యంగా ఉంటుంది. అయితే, ఈ సమస్యకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) చక్కటి పరిష్కారం చూపింది.


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక








సూర్యాపేట | బుధవారం | 08-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:66 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

- గ్రూప్-1 నియామకాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ
- హైకోర్టు బెంచ్ మధ్యంతర తీర్పు ఇచ్చినందుకు జోక్యం చేసుకోలేమని వెల్లడి
- డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని వెల్లడి

**న్యూఢిల్లీ,అక్టోబర్07,(నిజం చెపుతాం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి భారత అత్యున్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. గ్రూప్-1 నియామకాలపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ నియామకాలపై హైకోర్టు బెంచ్ మధ్యంతర తీర్పు వెలువరించినందున ఈ దశలో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని తేల్చి చెప్పింది.గ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించడంపై స్టే విధించాలని వాకు కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం స్టే ఇచ్చేందుకు నిరాకరించింది.

## డిజిటల్ వ్యవసాయంలో తెలంగాణ
# ముందంజ

**డిజిటల్ వ్యవసాయంలో జాతీయ నాయకుడిగా ఎదగాలని తెలంగాణ లక్ష్యం**

- రైతులకు సాగు ఖర్చులను తగ్గించడానికి రసాయన ఇన్‌పుట్ల వాడకాన్ని తగ్గించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది
- తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది
- సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,అక్టోబర్07,(నిజం చెపుతాం)**

చిన్న, సన్నకారు రైతులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను అనుసంధానించడం ద్వారా డిజిటల్ వ్యవసాయంలో జాతీయ నాయకుడిగా ఎదగాలని తెలంగాణ లక్ష్యంగా పెట్టుకుందని సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం పేర్కొన్నారు. సచివాలయంలో జర్మనీకి చెందిన ఫ్రాన్‌హోఫర్ హెన్రిచ్ హెర్ట్జ్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కృత్రిమ మేధస్సు , ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, అధునాతన డేటా ఆధారిత వ్యవస్థలను ఉపయోగించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా, స్థిరంగా, వాతావరణానికి అనుగుణంగా మార్చడమే ప్రభుత్వ దార్శనికత అని అన్నారు. అలాగే రైతులకు సాగు ఖర్చులను తగ్గించడానికి రసాయన ఇన్‌పుట్ల వాడకాన్ని తగ్గించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. ఉత్పాదకతను మెరుగుపరిచే, ఆర్థిక భారాన్ని తగ్గించే, పర్యావరణాన్ని రక్షించే సాంకేతికతను చిన్న, సన్నకారు రైతులు స్వీకరించడంలో సహాయపడటం ముఖ్యమన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ వ్యవసాయంపైనే ఆధారపడి ఉందని, వ్యవసాయం 55 శాతానికి పైగా జనాభాలో జీవనోపాధిని అందిస్తుందని మంత్రి వివరించారు.



## ఇద్దరు ఏపీ యువకులకు ఎన్‌ఎస్‌ఎస్ అవార్డులు

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డుల స్వీకారం
- అవార్డు అందుకున్న నెల్లూరు యువకులు పృథ్వీరాజ్, డి జిష్ణురెడ్డి
- లక్ష చొప్పున నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేసిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ,అక్టోబర్07,(నిజం చెపుతాం)**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు యువ ప్రతిభావంతులు జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) అవార్డును గెలుచుకుని రాష్ట్ర కీర్తిని దేశవ్యాప్తంగా చాటారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా 2022%-%23 సంవత్సరానికి సంబంధించిన 'మై భారత్ %-% ఎన్‌ఎస్‌ఎస్ అవార్డులు' అందుకున్నారు.



## రేషన్ కార్డులపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- మూడు నెలలు రేషన్ తీసుకోకపోతే కార్డు రద్దు చేస్తున్న అధికారులు
- ఈ-కేవైసీ పూర్తి చేయని వారి స్మార్ట్ కార్డుల నిలిపివేత

**అమరావతి,అక్టోబర్07,(నిజం చెపుతాం)**

ఏపీలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం కీలక హెచ్చరికలు జారీ చేసింది. వరుసగా మూడు నెలలపాటు రేషన్ సరుకులు తీసుకోకపోయినా, ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయకపోయినా వారి కార్డులు రద్దు కానున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటంతో పాటు, అనర్హులను ఏరివేసేందుకు ప్రభుత్వం ఈ కఠిన నిబంధనలను అమలు చేస్తోంది.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం
- ఉక్కపోత నుంచి నగరవాసులకు ఊరట, కానీ ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు
- కోఠి, ఖైరతాబాద్, లక్డీకాపూల్ ప్రాంతాల్లో కుండపోత వాన



**హైదరాబాద్,అక్టోబర్07,(నిజం చెపుతాం)**

రోజంతా తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడిపోయిన భాగ్యనగర వాసులకు మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ఒక్కసారిగా ఉపశమనాన్నిచ్చింది. అయితే, ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. అరగంట పాటు ఏకధాటిగా దంచికొట్టిన కుండపోత వానకు నగరం అతలాకుతలమైంది. పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయం కావడంతో జనజీవనం స్తంభించిపోయింది.నగరంలోని ప్రధాన కేంద్రాలైన కోఠి, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకాపూల్‌తో పాటు రాజేంద్రనగర్, గండిపేట్ వంటి ప్రాంతాల్లో కుండపోత వర్షం నమోదైంది.




## ఇది ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదు..
# వ్యవస్థపై జరిగిన దాడి

- దేశంలో అసహనం అత్యున్నతస్థాయికి చేరుకుందన్న కేటీఆర్
- ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు అన్న కేటీఆర్
- సీజేఐ గవాయ్‌పై బూటుతో దాడికి యత్నం.. స్పందించిన కేటీఆర్

**హైదరాబాద్,అక్టోబర్07,(నిజం చెపుతాం)**

సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీ.ఆర్. గవాయ్‌పై ఓ న్యాయవాది బూటుతో దాడికి ప్రయత్నించడంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి చేరుకుందని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు అని అన్నారు.సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడి, అసహనం పెరిగిందనడానికి సంకేతమని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. న్యాయవ్యవస్థ గౌరవంపై జరిగిన ఈ సిగ్గుచేటైన దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, ఇది వ్యవస్థపై జరిగిన దాడి అని వ్యాఖ్యానించారు.విశ్వాసం వంటి సున్నితమైన అంశాలపై ఎలాంటి విభేదాలు ఉన్నా కూడా హింసను సమర్థించకూడదని అన్నారు. ఇటువంటి దాడులు ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు కలిగిస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు. నిన్న సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తిపై ఓ న్యాయవాది చెప్పుతో దాడికి యత్నించడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది.



## శ్రీశైలానికి రికార్డు
# వరద

- ఈ సీజన్‌లో శ్రీశైలానికి చరిత్రలోనే అత్యధికంగా 2105 టీఎంసీల వరద
- డ్యామ్ దిగువన పునాదులను మించి 120 మీటర్ల లోతైన భారీ గొయ్యి

**అక్టోబర్07,(నిజం చెపుతాం)**

తెలుగు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టు అయిన శ్రీశైలం జలాశయానికి ఈ సీజన్‌లో చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో వరద పోటెత్తింది. జూన్ 1 నుంచి ఇప్పటివరకు ఏకంగా 2,105 టీఎంసీల ప్రవాహం వచ్చి చేరింది. ప్రాజెక్టు చరిత్రలో ఇదే అత్యధికం కావడం గమనార్హం. ఒకవైపు జలాశయం నీటితో కళకళలాడుతున్నా, మరోవైపు డ్యామ్ భద్రతకు సంబంధించి తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## డ్రైవింగ్‌లో ఫోన్ వాడే వారిపై
# కఠిన చర్యలు తప్పవు

- వీడియోలు చూడటం, ఇయర్‌ఫోన్స్ వాడటం శిక్షార్హమన్న సీపీ
- ముఖ్యంగా ఆటో, క్యాబ్, బైక్ టాక్సీ డ్రైవర్లే లక్ష్యం
- డ్రైవర్ల పరధ్యానం ప్రాణాలకే ముప్పని స్పష్టీకరణ
- రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచన



వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్‌లో వీడియోలు చూడటం, చెవిలో ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని కబుర్లలో మునిగిపోవడం వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు ఇకపై చెక్ పెట్టాలని హైదరాబాద్ పోలీసులు నిర్ణయించారు. ఇలాంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్రంగా హెచ్చరించారు. డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్ వాడటం కేవలం ప్రమాదకరమే కాదని, చట్టప్రకారం శిక్షార్హమైన నేరమని ఆయన స్పష్టం చేశారు.

## విశాఖలో జగన్ పర్యటనకు అనుమతి లేదు

వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నం పర్యటనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ నెల 9వ తేదీన జగన్ నగర పర్యటనకు రావాల్సి ఉండగా, భద్రతా కారణాల రీత్యా అనుమతి ఇవ్వలేమని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మంగళవారం స్పష్టం చేశారు.



# ఖని:నుండి,మేడారంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం



రామగుండం అక్టోబర్ 7, (నిజం న్యూస్) డిపో మేనేజర్ ఎం. నాగభూషణంప్రయాణీకులకు తెలియజేయునది ఏమనగా..తేది: 10.10.2025 రోజున, గోదావరిఖని నుండి రామప్ప,లక్నవరం, మేడారం,బోగత వాటర్ ఫాల్స్ కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయనైనది. తేది:10.10.2025 ఉదయం 05.00 గం.లకు బయలుదేరిన ఈ బస్సు, అదే రోజు రాత్రి గోదావరిఖనికి చేరుకుంటుంది.ఈ సర్వీసుకు చార్జి పెద్దలకు రూ.900 పిల్లలకు రూ.700 మరిన్ని వివరాలకు 7013504982, 7382847596 గల నంబర్లకు చేయగలరు.

# నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి





రామగుండం అక్టోబర్ 6,( నిజం న్యూస్)జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షనిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో.. అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి,పాల్గొన్నారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,స్థానిక సంస్థల ఎన్నికల సంబంధించి నామినేషన్ స్వీకరణ కు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్ లు ఏర్పాటు చేసి,సంబంధిత ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎంపీడీఓ, ఎంపీఓలకు అందించాలని అన్నారు.ప్రతి మండలం ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు.ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు నియామకం పూర్తి చేయాలని అన్నారు.ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా పటిష్ట శిక్షణ అందించాలని అన్నారు.నామినేషన్ల పరిశీలన,ఉప సంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన,వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాల పై పూర్తి శిక్షణ అందించాలని అన్నారు.మండలాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా,ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.సర్వీస్ ఓటర్లకు,పీడి యాక్ట్ కింద అరెస్టైన వారికి, ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని,మన ఓటర్ జాబితా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాల్సిన వారి పేర్లు రౌండాఫ్ చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు,ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు.నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ,ప్రచారాలు అనుమతి లేవని, అభ్యర్ది తో పాటు 3 మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల ఓట్ల కోసం కుల,మత విద్వేశాలు రెచ్చగొట్టకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అధికారులు ఎన్నికల విధులను తమకు కేటాయించిన బుక్ లెట్ లోని నిబంధనల ప్రకారం పటిష్టంగా నిర్వహించాలని అన్నారు.ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో.. జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సదస్సు




రామగుండం అక్టోబర్ 6, (నిజం న్యూస్) సిజిఆర్ఎఫ్-1 చైర్ పర్సన్ ఎన్.వి వేణుగోపాల చారితేదీ:08.10.25.నాడు, ఈస్ట్,వెస్ట్,పి.జి.టెంటర్ మార్కండేయ కాలని సెక్షన్ లోని,రాంమందిర్ సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో..విద్యుత్ వినియోగదారులలోకల్ కోర్టు ఏర్పరచినట్లు టీ జీ ఎన్ పీ డీ సి ఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరంచైర్ పర్సన్ తెలిపారు.ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ,కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం,వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల,లోపాలు ఉన్న మీటర్లు మ్మార్చడం,నూతన సర్వీసుల మంజూరు,అదనపు లోడ్ క్రమబద్దీకరణ,సర్వీసు పేరు మార్పు,వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు,కేటగిరి మ్మార్పు,సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి,విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా..తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు.ఈ ఫిర్యాదులు ఉదయం గం.10.30 నుండి,మధ్యాహ్నం గం.1.00 వరకు స్వీకరించబడునని అన్నారు.కావున అవకాశాన్ని, వినియోగించుకోవాలనివినియోగదారులు,ఎన్.వి వేణుగోపాల చారి,చైర్ పర్సన్,సెల్.నంబర్8712481311బీ కే.రమేష్ (మెంబర్-టెక్నికల్) సెల్ నెంబర్.8712481314బీ ఎన్.దేవేందర్. (మెంబర్-ఫైనాన్స్),సెల్ నెంబర్.8712481316,ఎం. రామారావు(ఇండిపెండెంట్ నెంబర్)సెల్ నెంబర్.8712481485 కోరారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**



రామగుండం అక్టోబర్ 6, (నిజం న్యూస్)మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని,వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని, మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో.. అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా.. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. రామాయణం ద్వారా.. ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు,మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారుమహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు.నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుదైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడీబడి ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండగగా జరుపుకోవడం సంతోషకరమని అదనపు కలెక్టర్ తెలిపారు.అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో.. జడ్పీ సీ ఈఓ నరేందర్,జిల్లా అధికారులు,కలెక్టరేట్ పరిపాలన అధికారి , కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు కలెక్టరేట్ సిబ్బంది,బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శ



జడ్చర్ల అక్టోబర్ 7 (నిజం చెపుతాం) నియోజకవర్గానికి చెందిన దేవుల నాయక్,శంకర్ ముదిరాజ్ లు గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో మహబూబ్ నగర్ టౌన్లో వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.వారిని మాజీ మంత్రి వర్యులు డా.సి.లక్ష్మారెడ్డి పరామర్శించి వైద్యుల ద్వారా వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్పీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య బిఆర్ఎస్ నాయకులు శంకర్ నాయక్ ఇమ్ము నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ పై మనువాద శక్తుల దాడి అమానుష చర్య

**-కెవిపిఎస్ ,తెలంగాణ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.**



మహబూబాబాద్,అక్టోబర్, 07,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)

భారత దేశ అత్యున్నత న్యాస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై మత ఉగ్రవాది రాకేష్ కిషోర్ అనే న్యాయవాది తన బూటు విసిరి దాడికి పాల్పటాన్ని కెవిపిఎస్, తెలంగాణ గిరిజన సంఘం, ఎల్ హెచ్ పి ఎస్, జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి ,టీజీస్ జిల్లా కార్యదర్శి భూక్యహరి నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి బోడ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ఈ దాడి భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా చూడాలన్నారు. ఈ ఘటన దేశం యావత్తు ఉలికి పాటుకు గురిచేసిందన్నారు. ఇది యాదృచ్చికంగా జరిగింది కాదు.మనువాద ఆర్ఎస్ఎస్ ముసుగులో పథకం ప్రకారం గవాయ్ ని హత్యచేయాలనే కుట్రతోనే చేసిన దాడిగా చూడాలన్నారు. సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులోనే సీజేఐపై భౌతిక దాడికి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజుగా అభివర్ణించారు.న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు రాజ్యాంగానికి లోబడి కాకుండా మతం దేవుళ్ళు సనాతన ధర్మానికి లోబడి ఉండాలని ఆర్ ఎస్ ఎస్, బీజేపీ లు విస్తృతంగా ప్రచారం చేయడం వల్లనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయన్నారు. మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సే ను పూజించాలని చెప్పే భావజాల వ్యాప్తి వలన మత ఉగ్రవాదులు పెరిగి దాడులకు పూనుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజాస్వామ్యవాదులు, లౌకిక శక్తులు ఈ దాడిని ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్, టీజీఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య, బానోత్ వెంకన్న నాయక్, మందుల మహేందర్, గద్దపాటి సంతోష్, చేపూరి గణేష్, పులిపాక నాగరాజు, గుర్రం షరీఫ్, కూరెల్లి సురేష్, గుగులోతు సరోజ, మూడు రవి, హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యం



రామగుండం అక్టోబర్ 6, (నిజం న్యూస్) విద్యార్థుల రిఫ్రేసిమెంట్ కు పండ్లు,పల్లిపట్టీలు రూ వెయ్యి రూపాయలు నగదు ఆర్థిక సహాయం అందజేత.మంథని,అక్టోబర్ 6: విద్యార్థుల్లో మెరుగైన విద్య అందించడమే తన లక్ష్యమని సమతా ఫౌండేషన్,సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు టీచర్ ప్రమీల-నగేష్ అన్నారు.ఈ మేరకు ఆమె సోమవారం మంథని మండలంలోని ఆరెంద జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల రిఫ్రెష్మెంట్ కు,పండ్లు,పల్లిపట్టీలతో పాటు,వెయ్యి రూ. నగదును పాఠశాల ఇన్చార్జి హెచ్ ఎం సువార్త చేతుల మీదుగా..అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల కోసం ఎక్స్ట్రా స్టడీ అవర్స్ ను నేటి నుండి ప్రారంభించాలని, సూచించడంతో..పదవ తరగతి విద్యార్థుల కోసం సాయంత్రం 4:15 నిమిషాల నుండి,5:30 వరకు ఎక్స్ట్రా క్లాసులు నిర్వహించినట్లు తెలిపారు.పొద్దంతా క్లాసులు విని అలసిపోయిన విద్యార్థులకు రిఫ్రెష్మెంట్ (పండ్లు,పల్లిపట్టీలు) అందించడం ద్వారా.. విద్యార్థులకు అలసటను పోగొట్టి ఉత్సాహంగా చదువుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.కాబట్టి తన వంతు బాధ్యతగా విద్యార్థులకు పండ్లు , పల్లిపట్టీలు,వెయ్యి రూ. నగదును అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా..ఇన్చార్జి హెచ్ ఎం సువార్త,సీనియర్ టీచర్ గియాసుద్దీన్ మాట్లాడుతూ... విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసింప చేసేందుకు ప్రమీల టీచర్ అందించిన సహాయానికి అభినందనలు తెలిపారు.విద్యార్థులు కూడా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు దక్కించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో.. ఉపాధ్యాయులు శ్రీవాణి,శ్రీలత,సిబ్బంది అమన్ పాల్గొన్నారు.

# జడ్చర్ల బైపాస్ రోడ్డు నిర్మాణానికి డీపీఆర్



జడ్చర్ల అక్టోబర్ 7(నిజం చెపుతాం)ఈ ఏడాది బడ్జెట్లోనే నిధులు మంజూరు చేస్తామన్న కేంద్రంఈ మేరకు ఎమ్మెల్యేకు లేఖ రాసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీబైపాస్ రోడ్డు మంజూరుకు మార్గం సుగమంఫలిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రయత్నంఎమ్మెల్యే తోపాటుగా ఎంతగానో కృషి చేస్తున్న ఎంపీ డీకే అరుణమ్మతోడ్పాటునందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే, ఎంపీలకు సహకరిస్తున్న యెన్నం శ్రీనివాస్ రెడ్డి వెల్లడించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జాతీయ రహదారి నెంబర్ 167 విస్తరణతో పాటుగా జడ్చర్ల బైపాస్ నిర్మాణాని డీపీఆర్ రూపొందించాల్సిందిగా కన్సల్టెన్సీకి ఆదేశించామని, వీటి నిర్మాణానికి అవసరమైన నిధులను ఈ ఏడాది బడ్జెట్ లోనే కేటాస్తామని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖామంత్రి నితిన్ గడ్కరీ చెప్పారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గడ్కరీ తనకు లేఖ రాసారని వెల్లడించార కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గత మేనెల లో రాష్ట్ర పర్యటనకు వచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో పాటుగా షాద్ నగర్ ప్రాంతంలో ఆయనను కలిసి జడ్చర్ల బైపాస్ రోడ్డు నిర్మాణ ఆవశ్యకతను గురించి తెలిపి, జడ్చర్లకు బైపాస్ రోడ్డు మంజూరు చేయాలంటూ వినతి పత్రాన్ని కూడా సమర్పించిన విషయం తెలిసిందే. ఇటీవలే మరోసారి ఢిల్లీలో కూడా ఈ విషయంగా గడ్కరీతో కలిసి జడ్చర్ల బైపాస్ రోడ్డు గురించి చర్చించారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణం మీదుగానేహైదరాబాద్-బెంగుళూరు జాతీయ రహదారి నెం. 44, రాయచూరు- కోదాడ జాతీయ రహదారి నెం.167 పట్టణం మధ్యలో నుంచి వెళుతుండటంతో రోజూ వేల సంఖ్యలో వాహనాలు జడ్చర్ల గుండా రాకపోకలు సాగిస్తుండటంతో ట్రాఫిక్ తీవ్రంగా ఉంటుందని, దీనివల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని గడ్కరీకి అనిరుధ్ రెడ్డి వివరించానని మంగళవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి గుర్తు చేసారు. దీనితోపాటు గా హైదరాబాద్ తర్వాత అంతటి స్థాయిలో పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న జడ్చర్లకు బైపాస్ రోడ్డు అత్యవసరమని అందుకే వెంటనే బైపాస్ మంజూరు చేయాలని తాను కోరగా ఈ విషయంగా గడ్కరీ అప్పట్లోనే సానుకూలంగా స్పందించారని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే నితిన్ గడ్కరీ తనకు అధికారికంగా లేఖ రాసారని, అందులో 167 వ నెంబర్ జాతీర రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించడానికి, అలాగే జడ్చర్ల బైపాస్ రోడ్డు కు సంబంధించిన పనులపై అధ్యయనం చేసి డీపీఆర్ (డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) ను రూపొందించడానికి కన్సల్టెంట్ ను నియమించడం జరిగిందని, వారి నుంచి డీపీఆర్ వచ్చిన తర్వాత, ఈ పనులను చేపట్టడానికి ఈ ఏడాది బడ్జెట్లోనే నిధులు కేటాయిస్తామని కూడా గడ్కరీ స్పష్టం చేసారని వివరించారు. దీంతో జడ్చర్ల బైపాస్ నిర్మాణానికి మార్గం సుగమమైయిందని అభిప్రాయపడ్డారు. జడ్చర్ల బైపాస్ నిర్మాణంతో జడ్చర్ల పట్టణం మరింత విస్తరించడంతో పాటుగా పట్టణ ప్రగతి కూడా పరుగులు పెడుతుందని అభిప్రాయపడ్డారు. జడ్చర్ల బైపాస్ రోడ్డు మంజూరు కోసం తనకు ఎంతగానో సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తనతో పాటుగా ఈ రోడ్డు మంజూరుకు కృషి చేస్తున్న ఎంపీ డీకే అరుణ, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తదితరులకు ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు

# ఇంటర్సిటీ రైలు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయాలు

**- అంబులెన్స్ సిబ్బంది చాకచక్యంతో ప్రాణాపాయం తప్పిన ఘటన**



మహబూబాబాద్, అక్టోబర్, 07,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)ఉదయం వరంగల్ నుండి మహబూబాబాద్కు వస్తున్న ఇంటర్సిటీ రైలులో జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.తొర్రూరు మండలం కంటయాపాలెం గ్రామానికి చెందిన కొండపల్లి శివ రైలులో డోర్ మెట్లపై కూర్చున్న సమయంలో ప్రమాదవశాత్తు ప్లాట్ఫాం తగిలి, రెండు కాళ్లకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. రక్తస్రావం అధికంగా జరుగుతుండగా, అక్కడి స్థానికులు గమనించి వెంటనే 108 అంబులెన్స్కు సమాచారం అందించారు.తక్షణమే స్పందించిన అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ పుట్టబతిని బిక్షపతి, పైలట్ జక్కుల వీరన్న సంఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స చేసి, బాధితుడిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం శివ చికిత్స పొందుతున్నట్లు వైద్యులు తెలిపారు తక్షణ స్పందనతో ప్రాణాపాయం నుంచి రక్షించిన అంబులెన్స్ సిబ్బందిని రైల్వే పోలీసులు అభినందించారు.

# యస్ సీ, బీసీ లకు అన్యాయం చేసిన జిల్లా ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- సిపిఐమ్. జిల్లా కమిటీ డిమాండ్**




మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, అక్టోబర్, 07(నిజం న్యూస్)జిల్లాలో ఎంపీటీసీ స్థానాలకు జరగబోయే ఎన్నికల్లో రిజర్వేషన్ కేటాయింపుల్లో దళితులకు, బీసీలకు అన్యాయం జరిగిందని, కారకులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య మాట్లాడుతూ రిజర్వేషన్లలో జరిగిన తప్పులను సరిచేసి దళితులకు, బీసీలకు సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. అవకతవకలకు సంబందించిన ఉదాహరణలు కొన్ని..1) డోర్నకల్ మండలం మొత్తం ఓట్లు 41003%ూజ% ల ఓట్లు 3851మొత్తం ఎంపీటీసీ లు. 12 ఈ లెక్క ప్రకారం %ూజ% లకు ఎంపీటీసీ, స్థానం 1 కేటాయించాలి.కాని కేటాయించలేదు ఈ మండలంలో ఎస్సీలకు రెండు గ్రామపంచాయతీలు రిజర్వ్ చేయబడ్డది 1)అమ్మపాలెం2) పెరుమాండ్ల సంకీస 2) కొరవి మండలంలో మొత్తం ఓట్లు 67 179. %ూ౩% ఓట్లు 7266మొత్తం ఎంపీటీసీలు 19 ఎస్సీలకు 2 సీట్లు రిజర్వేషన్ చేయాల్సి ఉండగా చేయలేదు. ఈ మండలంలో 4 గ్రామపంచాయతీలను ఎస్సీలకు రిజర్వ్ చేయబడ్డాయి.గుండ్రాతిమడుగు, మోదుగుల గూడెం,నలేళ్ళ, నేరడ..3) మహబూబాబాద్ లో మొత్తం ఓట్లు 44877ఎస్సీల ఓట్లు 4007ఎంపీటీసీ 13ఈ మండలంలో ఎస్సీలకు ఒక ఎంపీటీసీని రిజర్వ్ చేయాల్సి ఉంది కానీ చేయలేదు.ఈ మండలంలో మూడు గ్రామ పంచాయతీలను ఎస్సీలకు రిజర్వ్ చేయబడ్డది 1) మాదాపురం 2)అమనగల్లు 3)వివిఎస్ లక్ష్మీపురం4)మరిపెడ మండలంలో మొత్తం ఓట్లు 52351. ఎంపీటీసీ, లు 15ఎస్సీల ఓట్లు 7705 వాస్తవంగా ఈ మండలంలో ఎస్సీలకు 2 ఎంపీటీసీలను రిజర్వ్ చేయాల్సి ఉంది కానీ చేయలేదు. ఈ మండలంలో ఆరు గ్రామపంచాయతీలను ఎస్సీలకు రిజర్వు చేశారు1) బురాన్ పురం 2)పురుషోత్తమాయ. గూడెం3)ఉల్లేపల్లి 4)తాళ్ల ఊకళ్ళు 5)తానంచర్ల6)వీరారం5) నరసింహుల పేట మండలం మొత్తం ఓట్లు 28819ఎస్సీల ఓట్లు 4535 మొత్తం ఎంపీటీసీలు 10 వాస్తవంగా ఎస్సీలకు రెండు స్థానాలు రావాలి కానీ ఒక్క స్థానమే కేటాయించారు ఇంకొక స్థానం కెటాయించాలి.ఈ మండలంలో మూడు గ్రామపంచాయతీలను ఎస్సీలకు రిజర్వుడు చేయబడ్డది 1)పెద్దనాగారం 2)నర్సింహులపేట 3)రామన్నగూడెంబీసీలకు అన్యాయంఏజేన్సీ మండలాల్లో 50శాతం స్థానాలను గిరిజనులకు కేటాయించి మిగిలినవి జనాభా ప్రకారం దళితులకు బీసీలకు కేటాయించాలి కానీ మిగిలిన 50 శాతాన్ని అన్ రిజర్వుడుగా కేటాయించి దళితులను బీసీలను అన్యాయం చేశారు. గతంలో గార్ల మండలంలో నాలుగు ఎంపీటీసీలు బయ్యారం మండలంలో రెండు ఎంపీటీసీలు బీసీలకు కేటాయించారు. కానీ ఈ రిజర్వేషన్లలో ఒక్క స్థానాన్ని కూడా కేటాయించలేదు ఉదాహరణకు కురివి మండలంలో రెండు ఎంపీటీసీలు ఎస్సీలకు రిజర్వ్ చేయాల్సి ఉంది కానీ అక్కడ ఎస్సీలకు రిజర్వ్ చేయలేదు కానీ అదే మండలంలో 4 గ్రామపంచాయతీలను ఎస్సీలకు రిజర్వ్ చేశారు అంటే 4. గ్రామపంచాయతీ ఎస్సీలకు రిజర్వ్ చేశారంటే ఆ పర్సెంటేజీ ప్రకారంగా ఎస్సీల ఓట్లు ఉన్నట్టే కదా మరి ఇది సర్పంచి ఓట్ల కాడికి వచ్చినప్పుడు రిజర్వేషన్ చేసినప్పుడు ఎంపీటీసీలకు ఎందుకు ఆ ఓట్లు రాలేదు ఎందుకు వారికి రిజర్వేషన్లు కేటాయించలేదుదీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, కుంట ఉపేందర్, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి లు పాల్గొన్నారు.

# కాటారం మండలంలోని ఏటీసీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి, కాటారం (నిజం చెపుతాం) అక్టోబర్ 07: యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణ అందించి ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు వేసే అధునాతన సాంకేతిక కేంద్రం సత్వరం యంత్రాలు, తరగతి గదులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏటిసి ప్రిన్సిపాల్ ను, అధ్యాపకులను ఆదేశించారు. మంగళవారం కాటారం మండలంలోని ఏటీసీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లలో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించారు. పరికరాలు సకాలంలో అమర్చకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పరికరాల ఏర్పాటు విషయంలో ఏర్పడిన సమస్యలను తన దృష్టికి తీసుకురాకపోవడంపై ప్రిన్సిపల్‌ను ప్రశ్నించారు. విద్యార్థుల శిక్షణకు అవసరమైన అన్ని పరికరాలు ఏర్పాటును వేగవంతం చేయాలని ఆదేశించారు. కేంద్రం నిర్వహణలో పారదర్శకత, సమర్థత పాటించాలని, నిర్లక్ష్యానికి తావివ్వొద్దని హెచ్చరించారు. విద్యార్థుల శిక్షణకు అవసరమైన అన్ని సదుపాయాలు వేగవంతం గా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ప్రిన్సిపల్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో జెడ్పిటిసి, ఎంపిటిసి రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆదివాసీ సంఘాల డిమాండ్




కొత్తగూడెం మండల రిపోర్టర్ అక్టోబర్ 7(నిజం న్యూస్) ఏజెన్సీ ప్రాంతాల్లో అమల్లో ఉన్న 5వ షెడ్యూల్ మరియు పీసా చట్టం ప్రకారం గిరిజనేతరులకు జెడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలు కేటాయించడం రాజ్యాంగ విరుద్ధమని ఆదివాసీ సంఘాలు తీవ్రంగా ఆక్షేపించాయి.ఉమ్మడి కొత్తగూడ మండలం పరిధిలోని జెడ్పిటిసి, ఎంపిటిసి రిజర్వేషన్లు ఇటీవల ఎలక్షన్ కమిషనర్ గారు 29-09-2025న విడుదల చేసిన జాబితాలో గిరిజనేతర బీసీ వర్గాలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇది పీసా చట్టం ఆత్మకు వ్యతిరేకమని వారు పేర్కొన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానాలు పూర్తిగా స్థానిక గిరిజనులకు (%ూ%) మాత్రమే కేటాయించాలనీ, గిరిజనేతర రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి ఆధ్వర్యంలో కొత్తగూడ మండల %వీ=ూ% గారికి మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిద్ధ బోయిన భాస్కర్, గౌరవ అధ్యక్షులు పెండేకట్ల సమ్మయ్య, సహాయ కార్యదర్శి బంగారి సారంగపాణి, మండల కమిటీ సహాయ కార్యదర్శి బంగారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోపనపల్లి గ్రామంలో ఆరోగ్య విద్యా కార్యక్రమం





**- హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మూసా మొహమ్మద్ ఆధ్వర్యం లో డెంగ్యూపై ప్రజల్లో అవగాహన**

**- ఫీవర్ సర్వేలో 7 ఏళ్ల బాలికకు డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ**

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 7(నిజం న్యూస్)గోపనపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు జెడ్‌పీహెచ్‌ఎస్ హైస్కూల్‌లో ఆరోగ్య విద్యా కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పార్వతగిరి హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మూసా మొహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం రజిత, ఆశా కార్యకర్తలు జన్ను నవ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థులు, గ్రామ ప్రజలకు డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ం దోమల పెరుగుదల నివారణ, నీరు నిల్వ ఉండకూడదన్న సూచనలు, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యత గురించి వివరించారు.తదనంతరం గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించగా,సంగ ఆరాధ్య (7 సంవత్సరాలు) అనే బాలికకు డెంగ్యూ పాజిటివ్గా నిర్ధారణ అయింది.ఆమె తండ్రి రవిచందర్, నివాసం గోపనపల్లి (ఏ.ఏ.ఎం. కొనకపాక), పార్వతగిరి పీహెచ్‌సీ పరిధిలోకి వస్తుంది.అక్టోబర్ 6, 2025న వరంగల్ ఎం.జి.ఎం. ఆసుపత్రిలో ఏలీసా పరీక్షలో డెంగ్యూ నిర్ధారణ అయింది.గ్రామాల్లో ఆరోగ్య జాగ్రత్తలు పాటించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా డెంగ్యూ వ్యాప్తిని నివారించవచ్చని హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మూసా మొహమ్మద్ ప్రజలకు సూచించా

# ఓట్ల లెక్కింపుకు స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి,కాటారం(నిజం చెపుతాం)అక్టోబర్ 07: భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్ట్రాంగ్ రూము, ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. మంగళవారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎంపిటిసి,జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు మరియు ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపిడివోలు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, మూడు చక్రాల సైకిళ్ళు అందుబాటులో ఉండేలా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎంపిడిఓ బాబు, తహసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం గట్టుముసలమ్మా వద్ద ఆటో ప్రమాదం

**- ఒకరు మృతి ఇంకొక్కరికి తీవ్రంగా గాయాలు.**



బయ్యారం:అక్టోబర్.07.(నిజంచెపుతాం) బయ్యారం గట్టు ముసలమ్మ ఆలయం సమీపంలో జరిగిన ఆటో ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఒకరు తాటిపాముల శ్రీమంతమ్మ (గ్రామం సుధానపల్లి), భర్త పేరు బిక్షపతి (వయసు 55) మృతి చెందగా, మరొకరు భూక్య వీరన్న (వయసు 37), గ్రామం కారుకొండ, బయ్యారం మండలం కు చెందినవారని గుర్తించారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే బయ్యారం 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సేవలందించిన ఈఎంటీ వేమిశెట్టి శ్రీను, పైలట్ సిబ్బంది చాకచక్యంగా స్పందించడంతో, ఒకరికి ప్రాణాపాయం తప్పిందని స్థానికులు తెలిపారు. హాస్పిటల్ సిబ్బంది అంబులెన్స్ బృందాన్ని అభినందించారు.

# బిజెపి మండల నియామకాలు



జడ్చర్ల అక్టోబర్ 7 (నిజం చెపుతాం) మండలంలో భారతీయ జనతా పార్టీ. మంగళవారం. నాడు (బీజేపీ) తన కార్యకలాపాలను శక్తివంతంగా కొనసాగిస్తోంది. ఇటీవల నాయకత్వస్థాయిలో పలు నయామకాలుచోటుచేసుకున్నాయి.ప్రధాన నాయకులు మరియు పదవులుమండల అధ్యక్షులు,గా యట రామకృష్ణ కిసాన్ మోర్చా (జడ్చర్ల మండలం) అధ్యక్షుడుగా బరిగెల శ్రీశైలం ముదిరాజ్ (ఓబీసీ మండల అధ్యక్షుడు ) మండల ఇంచార్జ్ గా సామల నర్సింలునర్సింలు మాజీ మండల అధ్యక్షుడు రమేష్ అధికార ప్రతినిధి గా ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ ఇతర ముఖ్య సభ్యులుమండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ గౌడ్ గౌరీ శంకర్ (సోషల్ మీడియా బాధ్యత)ఓబిసి మండల అధ్యక్షులు కుమార్.యాదవ్ బిజెపి నాయకులు శంకర్ నాయక్. జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు మహేందర్ నాయక్. ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు మోహన్ నాయక్. బీజేవైఎం మండల అధ్యక్షులు గణపతి గుప్తాఈశ్వర్ఈ కొత్త నాయకత్వంతో జడ్చర్ల బీజేపీ మరింత బలంగా, ప్రజలతో దగ్గరగా పనిచేసే దిశగా సాగనుంది. కిసాన్ మోర్చా, ఓబీసీ విభాగాలు తదితర విభాగాల మధ్య సమన్వయం మరింత బలపడనుంది

# ఆర్ఎంపీ డాక్టర్ పై ఎన్ సి పి సి ఆర్ లో ఫిర్యాదు



జడ్చర్ల అక్టోబర్ 7 (నిజం చెపుతాం) బాలుడి మరణానికి కారణమైన ఆర్.ఎం.పి డాక్టర్ శశికిరణ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ ఆర్ సి లో మరియు జాతీయ బాలల హక్కుల సంఘాం కమిషన్ ఎన్ సి పి సి ఆర్ లో ఫిర్యాదు చేసిన న్యాయవాది పెద్దింటి. రవీంద్రనాథ్గిన్న కురువపల్లి గ్రామానికి చెందిన వరుణ్ తేజ (11) అనే బాలుడికి ఆరోగ్యం బాగాలేదని లింగంపేట చెందిన శశికిరణ్ అనే ఆర్.ఎం.పి డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్లగా వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన సంఘటనపై జడ్చర్ల కు చెందిన న్యాయవాది, సామాజికవేత్త "పెద్దింటి. రవీంద్రనాథ్" జాతీయ బాలల హక్కుల సంఘం మరియు మానవ హక్కుల సంఘం లో ఫిర్యాదు చేయడం జరిగింది. సరైన సర్టిఫికెట్స్, వైద్య పరిజ్ఞానం లేకుండా ఆర్.ఎం.పి లు డాక్టర్ ల పేరిట గ్రామాలలో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై తక్షణమే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అదేవిధంగా గ్రామాలలో వైద్య నిర్వహిస్తున్న వారికి సరైన లైసెన్సులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించిన నియమ నిబంధనలను పకడ్బందీగా అమలయ్యే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఆర్.ఎం.పి శశికిరణ్ నిర్లక్ష్యానికి బలైన వరుణ్ తేజ కుటుంబానికి న్యాయం చేసి వారి కుటుంబనికి నష్ట పరిహారం అందించాలని జాతీయ మానవ హక్కుల సంఘాన్ని మరియు జాతీయ బాలల హక్కుల సంఘాన్ని కోరినట్లు న్యాయవాది పెద్దింటి. రవీంద్రనాథ్ తెలిపారు.

# వాల్మీకి మహర్షి జయంతి



జడ్చర్ల అక్టోబర్ 7 (నిజం చెపుతాం) మాచారం గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడు కలు మహానేతకు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్య క్రమం గ్రామపెద్దలు, పెద్ద తర్పతయ్య,వెంకటయ్య,మానయ్య,మల్లేష్,మాజీ డిప్యూటీ సర్పంచ్ రవి,చిన్నతిర్పతయ్య, సుదర్శన్, చెన్నయ్య, శాంత య్య, మహేశ్ సమక్షంలో నిర్వ హించారు,ఇట్టి పూజా కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా వాల్మీకి మేధావుల ఫోరంరాష్ట్ర కన్వీనర్ యంబి బాలకృష్ణ గారు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ ఊహించని ట్విస్ట్..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ అధికార కాంగ్రెస్ పార్టీలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అభ్యర్థి ఎవరనే ఉత్కంఠ కొనసాగుతుండగానే, టికెట్ ఆశిస్తున్న ఇద్దరు కీలక నేతలకు సంబంధించిన వార్తలు పార్టీలో కలకలం రేపుతున్నాయి. బరిలో ఉంటారని భావించిన ముఖ్య నేతల్లో ఒకరు పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించగా, మరొకరు క్రిమినల్ కేసులో చిక్కుకున్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో జైపాల్ రెడ్డి కుమారుడు,హార్దిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్07,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి చిన్న కుమారుడు హార్దిక్ రెడ్డి జన్మదిన సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాజగోపాల్ రెడ్డి,హార్దిక్ రెడ్డి,తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జయపాల్ రెడ్డి మొదటి కుమారుడు పార్థివ్ రెడ్డి,కుటుంబ సభ్యులు,అభిమానులుతదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో చేరిక



మునుగోడు అక్టోబర్ 07 (నిజం న్యూస్): భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరిన మునుగోడు మండల కేంద్రానికి చెందిన బీసం కృష్ణ యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, మాజీజిల్లా కార్యదర్శి బొడిగ అశోక్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్కరం సైదులు, జిల్లా నాయకులు గోలి లింగస్వామి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య,మండల ప్రధాన కార్యదర్శులు అక్కెనపల్లి సతీష్, పందుల యాదయ్య, మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్, మండల కార్యవర్గ సభ్యులు జల్ల రవితేజ, మండల నాయకులు పెరుమాళ్ళ శ్రీరామ్, పులకరం బాలకృష్ణ, జుట్టు అనిల్ తదితరులు పాల్గొన్నారు...

# డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**- భువనగిరి టౌన్ సిఐ రమేష్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:అక్టోబర్07(డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని భువనగిరి టౌన్ సిఐ రమేష్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్,డిపిఆర్ఓ ఆదేశానుసారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం భువనగిరి బస్టాండ్ ఆవరణలో డ్రగ్స్,రోడ్డు భద్రత సైబర్ నేరాలపై తమ ఆట పాటలతో ప్రయాణికులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి భువనగిరి టౌన్ సిఐ రమేష్,ఎస్సై నరేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.సిఐ రమేష్ మాట్లాడుతూ...గంజాయ్ ,డ్రగ్స్,మత్తు మందులు గుట్కాలు,సైబర్ నేరాల ఉచ్చులో పడవద్దని,ఆన్లైన్ మోసాలకు యువత బలి కావద్దని అన్నారు.వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రతలు పాటించాలని సూచించారు.బ్యాంక్ ఖాతా,ఏటీఎం పిన్ నెంబర్లు,ఓటిపి వివరాలు చెప్పవద్దన్నారు.ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు.సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్1930కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు.రాచకొండ రంగన్న,మాపల్లె శంకర్,మందుల కృష్ణ,ఎండి.జాంగిర్,గొల్లపల్లి కిట్టు,పాశం రాములు,బోనాల నరేందర్,తాటిపాముల శంకర్,మైసూర్ల సురేష్,గుండెల లింగసామి,ఎర్రచరణ్ రాజ్,భూపతి సిద్ధులు యాట సంధ్య,సుడి లావణ్య,జగజ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సీఐ జె హనుమంతు




ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 7(నిజం చెప్పుతాం) పల్లెర్ల గ్రామంలో డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు సీఐ జె హనుమంతు అన్నారు.డ్రగ్స్,రోడ్డు భద్రత సైబర్ నేరాలపై గంజాయి,డ్రగ్స్,మత్తు మందులు గుట్కాలు,సైబర్ నేరాలలో పడవద్దని,ఆన్లైన్ మోసాలకు యువత బలి కావద్దని అన్నారు.వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రతలు పాటించాలని సూచించారు.బ్యాంక్ ఖాతా,ఏటీఎం పిన్,నెంబర్లు,ఓటిపి వివరాలు ఎవరికి ఇవ్వకూడదు అని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు

ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 7(నిజం చెప్పుతాం) పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో క్యారియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.విద్యార్థులకు ఇండియన్ లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో క్యారియర్ గైడెన్స్ గైడ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు లో ఏ, ఏ కోర్స్ తీసుకోవాలి, లక్ష్యాలను ఎలా ఏర్పరుచుకోవాలి.అలాగే విద్యార్థులకు సైకో మెట్రిక్ టెస్ట్ నిర్వహించి పిల్లల సామర్థ్యాలను తెలుసుకోవడానికి నిర్వహించడం జరిగింది.భవిష్యత్తులో ఏవిధంగా ఎదగాలి అనే అనేక అంశాలు పై విద్యార్థులు కు అవగాహన కలిగించటం జరిగింది.ఈ ప్రాజెక్టు డిఎస్ఇ మరియు ఇండియా లీటరసీ ప్రాజెక్ట్ సంయుక్తంగా నిర్వహించబడుతుంది.అని అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కూరగంటి శ్రీనివాస రావు మరియు ఉపాధ్యాయులు వెంకట్ నర్సయ్య విజయ్ కుమార్ రెడ్డి, త్యాగరాజచరి, శేఖర్,నాగమల్లు,రవీందర్ విజయ, సమీనా బేగం, శామీమ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతంతో మృతి చెందిన పాడి గేదెలు

అడవిదేవులపల్లి:అక్టోబర్ 07(నిజం న్యూస్) అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని అయ్యవారికుంట సమీపంలో అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన కలకొండ బిక్షం,కొత్త మట్టయ్య,దాసరి సైదయ్య,రావుల శ్రీనుకి చెందిన 3 పాడి గేదెలు,1 పడ్డ గేద విద్యుత్ ఘాతకానికి గురై మృతి చెందడం జరిగింది.వాటి విలువ సుమారు 2 లక్షల దాకా ఆస్తి నష్టం జరిగింది.సంబంధిత ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.



# బెల్ట్ షాప్ యజమానులు మద్యం అమ్మకూడదు

**- ఎస్ఐ అజ్మీర సురేష్**

వేలేరు అక్టోబర్ 7(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం ఎస్ఐ సురేష్ బెల్ట్ షాప్ యజమానులను పిలిపించి స్థానిక సంస్థల జరుగనున్న సమయంలో ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున బెల్ట్ షాప్ మద్యం విక్రయదారులను వేలేరు తహసీల్దార్ హెచ్ కొమి వారితో మాట్లాడుతూ ఏవరైనా మద్యం విక్రయిస్తే చట్ట రీత్యా తగు చర్యలు తీసుకొని బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఈ రోజు బెల్ట్ షాప్ మద్యం అమ్మకందారులను ఎమ్మార్వో కొమి బైండోవర్ చెయ్యడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కిషన్ నాయక్, కాన్స్టేబుల్ ఉన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాసమస్యలపై ప్రశ్నించే సీపీఎం నాయకులను గెలిపించండి

**- దాసరి పాండు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి**

ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 7(నిజం చెప్పుతాం) ఆత్మకూరు మండల సీపీఎం పార్టీ సమావేశం వంటిపెంటి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దాసరి పాండు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉండి అనేక పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ కూడా కమ్యూనిస్టు పార్టీల పోరాట ఫలితంగానే వచ్చినాయి అని అనేక హక్కులు చట్టాలు సాధించుకోవడం జరిగిందని నేటి ప్రభుత్వాలు వాటి అమలను సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతూ సమస్యల వలయంలోకి నెట్టడం జరుగుతుందని స్థానికంగా గ్రామాలలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని పెన్షన్లు లేక రైతుబంధు అమలుగాక రుణమాఫీ అమలు కాకుండా.సమస్యలు ఎదుర్కొట్టిన ప్రజలను ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు సీపీఎం పార్టీ నిర్వహించడం జరుగుతా ఉందని పోరాట ఫలితంగా అనేక గ్రామాల్లో సమస్యలు పరిష్కారం అయ్యాయని స్థానికంగా జరుగుతున్న సర్పంచి ఎంపీటీసీ జెడ్పిటిసి వార్డ్ మెంబర్లు ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేని పార్టీలను ఎండగట్టాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వేముల బిక్షం, పల్లెర్ల కార్యదర్శి గుణవేణి స్వామి,తుమ్మల సత్యనారాయణ రెడ్డి,నాయిని కృష్ణారెడ్డి,నాయిని రామ్ రెడ్డి, నాయిని యాదిరెడ్డి,చెరుకు మల్లేశం,మల్లెల శ్రీశైలం,తుమ్మలగూడెం యాదయ్య,భాషబోయిన రాములు కందడి వెంకటరెడ్డి,పొనగాని బిక్షపతి రేసు యాదిరెడ్డి,నాగయ్య ఎరుకల పాపయ్య,తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మహార్షి వాల్మీకి జయంతి వేడుకలు..

కాకినాడ, అక్టోబర్ 7 (నిజం ప్రతినిధి): బోయవాడైనా ఒక సాధారణ మనిషి మహా ఋషిగా మరి రామాయణం వంటి దివ్యమైన గ్రంథాన్ని రచించిచడం గొప్ప విశేషమని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ఆదికవి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రంపచోడవరం ఐటీడీఏ పీవో బి.స్మరన్ రాజ్, బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, అధికారులతో కలిసి మహార్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు అలంకరించారు. ఈ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. భారత ఇతిహాసాలలో తొలి కావ్యంగా పేరుగాంచిన రామాయణం గ్రంథాన్ని సమాజానికి అందించిన మహార్షి వాల్మీకి జీవితం మనకందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు. బోయవాడైనా ఒక సాధారణ మనిషి మహా ఋషిగా మరి రామాయణం వంటి దివ్యమైన గ్రంథాన్ని రచించిచడం గొప్ప విశేషమన్నారు. వాల్మీకి అకుంఠిత దీక్షతో చిరకాలం తపస్సు ఫలితంగా స్వయం మహర్షి అయ్యారన్నారు. రామాయణం వంటి మహాకావ్యాన్ని ఈ సమాజానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ఆదికవి వాల్మీకి అని ఆయన కొనియాడారు. మహార్షి వాల్మీకి జీవిన విధానాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ.శ్రీనివాసరావు, సెట్రాజ్ సీఈవో కెవిస్వీ కాశీ విశ్వేశ్వరరావు, కాకినాడ, పెద్దాపురం అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారులు, బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, వెనకబడిన తరగతుల శాఖ సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మణప్పురం మేనేజర్ ని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్, క్రైమ్,రిపోర్టర్ అక్టోబర్, 07 (నిజ%శీ% న్యూస్) టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మహబూబాబాద్ టౌన్ పరిధిలోని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ వద్దకు నిందితుడైన బానోత్ కళ్యాణ్ అనే వ్యక్తి వచ్చి తనయొక్క బంగారం వేరే బ్యాంక్ లో తాకట్టులో ఉంది, అక్కడ అధిక వడ్డీ కదుతున్నాను, ఆ బంగారాన్ని విడిపించి మీ బ్యాంకుకు మార్టిగేజ్ చేసుకోవాలని అడిగినాడు, నిందితుని మాటలు నమ్మి బ్రాంచ్ మేనేజర్ మార్టిగేజ్ కు కావలసిన మొత్తం 6,22,000/- రూపాయలు నిందితుని అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేశారు, అట్టి డబ్బు ద్వారా నిందితుడు బంగారం విడిపించకుండా తన స్వంత అవసరాలకు వాడుకుని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ వారిని మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న బానోత్ కళ్యాణ్ అనే నిందితున్ని ఈ రోజు ఉదయం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్ కు తరలించామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.




# దీపావళి సామాన్ల విక్రయదారులు భద్రతా చర్యలు పాటించాలి

**బి సమీక్షలో ఆర్డీఓ మల్లిబాబు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) అక్టోబర్ 7:- దీపావళి బాణాసంచా విక్రయాలు చేసే దుకాణదారులు చాలా అప్రమత్తంగా ఉండి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కాకినాడ ఆర్డీఓ ఎస్ మల్లిబాబు అన్నారు. మల్లిబాబు అధ్యక్షతన 20వ తేదీన జరుగనున్న దీపావళి పండుగ సందర్భముగా తాత్కాలిక బాణాసంచా తయారీదారులు, అమ్మకందారులతో తన కార్యాలయంలో సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశములో రెవిన్యూ, పోలీసు, మున్సిపల్, అగ్నిమాపక, విద్యుత్ శాఖ, వాణిజ్య పన్నులు అధికారులు మరియు బాణాసంచా తయారీదారులు, విక్రయదారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, పోలీసు సర్కిల్ ఇనస్పెక్టర్లు, డివిజనల్ ఫైర్ ఆఫీసర్ సుబ్బారావు, మున్సిపల్ ఆఫీసర్ దళే పృధ్వీ చరణ్, వాణిజ్య పన్నులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సంస్కార హీనంగా మాట్లాడుతున్న పేర్ని నాని

### - డీసీఎంఎస్ ఛైర్మన్ బండి




మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో
మాజీ మంత్రి పేర్ని నాని మర్యాదలేకుండా సంస్కార హీనంగా మాట్లాడుతున్నారని డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ఆరోపించారు.ఒక పార్లమెంట్ సభ్యుడినీ బ్రోకర్ అని మాట్లాడు తున్నావనీ,నువ్వు బ్రోకర్ పని చేస్తావు కాబట్టే అందరూ అలాగే కనపడతారని ఎద్దేవ చేశారు.మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు చేస్తున్నప్పుడు బ్యాంకర్ లతో మాట్లాడటం సహజమని,దానిని కూడా విక్రబుద్ధితో చూడటం ,పేర్ని నానీకి అలవాటే అని మండి పడ్డారు.వందల ఎకరాలు దోచుకున్న ఘనుడువని,నీతి ,న్యాయాల గురించి మాట్లాడటం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు.బందరు శాసన సభ్యుడిగా పోటీ చేసే టప్పుడు ,అదే పార్టీ నుండి ఎంపీ గా పోటీ చేసిన బాల సౌరి ఇచ్చిన డబ్బుతో ఎన్నికల్లో ఖర్చు పెట్టలేదా అని నిలదీశారు.అదే వ్యక్తి కూటమి నుండి పోటీ చేసి, బందరు పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొందారని గుర్తు చేశారు.కానీ పెద్ద ,చిన్న అన్న సంస్కారం లేకుండా ఆయనపై విమర్శలు చేయటం సిగ్గు చేటని మండి పడ్డారు.అసలు వైసిపి ప్రభుత్వం చిత్తుగా ఓడిపోవటానికి నీలాంటి నాయకులే కారకులను ఎద్దేవా చేశారు.అడ్డదారిన వందల కోట్లు సంపాదించిన ఘనుడువని దుయ్యబట్టారు.గతంలో మంత్రిగా పనిచేసి నువ్వు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని నిలదీశారు.బ్రోకర్ పనులు చేయటంలో పేర్ని నానీకి మించిన ఘనుడు మరొకరు లేరని అన్నారు.సినీ నిర్మాతలకు చుక్కలు చూపించి,దానిద్వారా అక్రమంగా సంపాదించిన వ్యక్తి అని మండి పడ్డారు.ప్రజలు చీకొట్టినా వైసీపీ నేతలకు సిగ్గురావటం లేదని విచారం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విజ్ఞతతో మాట్లాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గెద్దం రాజు, వంపుగడవల చౌదరి,మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న ఎఐ వృత్తి నైపుణ్యంపై సాంకేతిక సదస్సు




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)అక్టోబర్ 7:- ఈ నెల 24వ తేదీన కాకినాడలోని గోదావరి కళాక్షేత్రంలో ఉదయం 9 గంటల నుంచి ఏఐ ఫిజియన్ పేరుతో ఒక సాంకేతిక సదస్సు నిర్వహిస్తున్నామని ఏపీడిటిఐ నెట్వర్క్ కన్వీనర్, డీప్టెక్ నెట్వర్క్ నైపుణ్య ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ శ్రీధర్ కొసరాజు తెలిపారు. మంగళవారం స్థానికంగా ఓ హోటల్లో విలేకరులతో సమావేశం నిర్వహించి ఈ సదస్సు సంబంధించి వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతిక రంగంలో ఉందని దీనివల్ల అన్ని రంగాలలో వివిధ మార్పులు వస్తున్నాయని వాటిని వివరించే నిమిత్తం ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీధర్ చెప్పారు. ఈ సదస్సుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రావాలని ఆహ్వానించామని చెప్పారు. రానున్న భవిష్యత్తు అంతా ఏఐ సాంకేతిక రంగానిదని దీనికి సంబంధించి వివిధ కంపెనీలైన గూగుల్, బాష్, టిసిఎస్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలకు చెందిన ప్రతినిధులతో సదస్సులో బోధన చేస్తామన్నారు. గోదావరి ప్రాంతంలో సుమారుగా ఐటి రంగానికి చెందినవారు 50వేల మంది వరకు ఇంట్లోనే ఉండి తమ ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారని వీరికి ఇటువంటి సదస్సులు ఎంతగానో దోహదపడుతున్నారు. ఏఐ వల్ల ఆరోగ్య, సాంకేతిక, పారి శ్రామిక రంగాల్లో వస్తున్న మార్పులు ఈ సదస్సులో తెలియజేస్తారన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నాలుగో అంతర్జాతీయ ఇంపాక్ట్ సదస్సు ఢిల్లీలో జరుగుతుందని జరుగుతుందని దానికి అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు శ్రీధర్ చెప్పారు అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటిఏపిపి మాజీ చైర్మన్ ఆళ్ల నాగరాజు, ఏపీటీడీఏ నెట్వర్క్ కన్వీనర్ కుమార్ ఆకారపు, క్రైట్ హెడ్ ఆప్ రియల్ డార్క్ రావిపాటి సురేఖ రావు తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లును ఆపడం ఎవరి తరం కాదు



మునుగోడు అక్టోబర్ 07 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజులశ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నిర్వహించడం జరిగింది.బీసీ రిజర్వేషన్ చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిఆనగంటి కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుంటోజి వెంకటాచారి, మాట్లాడుతూ ఖబర్దార్ మాధవరెడ్డి మా బీసీల పట్ల మీ కుట్ర ను మానుకోవాలని వారు హెచ్చరించారు బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు అలాగే కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు రెడ్డి జాగృతి నాయకులు కోర్టుకుపోయి రిజర్వేషన్ కోర్టుకు అడ్డుకునే ప్రయత్నాలు చేయడాన్ని అడ్డుకునే తీవ్రంగా మండిపడ్డారు హైకోర్టులో సుప్రీంకోర్టులో న్యాయమైన బీసీ రిజర్వేషన్ వాటాన్ని అడ్డుకోవాలని రిజర్వేషన్ వ్యతిరేకులు రెడ్డి జాగృతి నాయకులు చూడడం చాలా సిగ్గుమాలిన విషయం అని అన్నారు 60% ఉన్నటువంటి బీసీలు స్థానిక ఎన్నికలు సర్పంచులు ఎంపిటిసిలు కౌన్సిలర్ కావడం ఇష్టం లేక పిడికెడు శాతం ఉన్నటువంటి రెడ్డి సామాజిక వర్గాన్ని చెందినటువంటి మాధవరెడ్డి, గోపాల్ రెడ్డి బీసీల నోటి ముద్దను గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని అంతేకాకుండా అసెంబ్లీలో చట్టం చేసిన బీసీ బిల్లును గవర్నర్ ఆమోదించకుండా అలాగే ఉండడం చాలా విడ్డూరం అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకన్న కొండా మల్లేష్, బక్క కృష్ణయ్య, పంతంగి వెంకన్న, తన్నీరు, నందివర్ధన్, బైరవని భానుప్రసాద్, కొమురవెల్లి నాయి తదితరులు పాల్గొన్నారు...

# సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం



అడవిదేవులపల్లి:అక్టోబర్ 07(నిజం న్యూస్) ఈరోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వాల్మీకి జయంతి నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవాలు ( ఆర్ టి ఐ వీక్ వారోత్సవాలలో) భాగంగా ఈరోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఇటి కార్యక్రమంలో తాసిల్దార్, ఎస్ హెచ్ ఓ, ఎంపీడీవో , ఎంపీ ఓ, మరియు మండల విద్యాధికారి, పంచాయతీ కార్యదర్శులు,మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "నిరసన" కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 07(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బిసి సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "నిరసన" కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి,అధ్యక్షత వహించి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో శాసనసభలో చట్టం చేసి,కొద్ది రోజుల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతంతో జరుగనున్నాయని, బీసీలంతా అనుకుంటున్న సమయంలో, కొందరు రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు.. బీసీల 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకోవలనే,దురుద్దేశంతో హైకోర్టు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లడం,బీసీల 42 శాతం రిజర్వేషన్లను ఆపివేయాలనుకునే ఆలోచనను వెంటనే మానుకోవాలని,రాష్ట్ర గవర్నర్ దగ్గర ఉన్న రిజర్వేషన్ గారు సంతకం చేయాలని సంక్షేమ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సాబన్ కార్ వెంకటేష్,ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పేరపు రాములు,వలిగొండ మండలం అధ్యక్షులు సాయిని యాదగిరి,విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు డిఎన్ చారి,జిల్లా మనమయ సంఘం అధ్యక్షులు ఉపేంద్ర చారి, సత్యనారాయణ,రమేష్ తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటుకు

# ముఖ్యమంత్రి సానుకూలం

**- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ప్రత్యేక సమావేశం**
**- గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటు**
**- బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్**
**- ఘనపసముద్రం రిజర్వాయర్ ల్యాండ్ ఎక్వేషన్ నిధుల మంజూరు గురించి చర్చించిన ఎమ్మెల్యే**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 07 (నిజం చెపుతాం)వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గ పరిధిలో నిర్మాణం చేపట్టబోయే పలు రిజర్వాయర్ లపై సుదీర్ఘంగా చర్చించారు.నూతనంగా నిర్మించబోయే గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్ నిర్మాణాలను చేపడితే నియోజకవర్గం పరిధిలో భవిష్యత్ తరాలకు సైతం సాగునీటి ఎద్దడి ఉండదని ఎమ్మెల్యే అభ్యర్థించారు.ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా ఖిల్లా ఘనపురం మండలంలోని ఘనపసముద్రం రిజర్వాయర్ ఏర్పాటు లో భూములు కోల్పోయిన అన్నదాతలకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కోరడంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే రైతులకు నష్టపరిహారం మంజూరు చేయనున్నట్లు తెలిపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

### - బిజెపి వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ,



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 07 (నిజం చెపుతాం)నేడు హైదరాబాదులో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డి.నారాయణ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు వాల్మీకి బోయ కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికల్లో వాల్మీకుల చేతుల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోరపరాభవంతప్పదని హెచ్చరించారు.

# చీఫ్ జస్టిస్ పై దాడి రాజ్యాంగం పై దాడి

**- దాడికి యత్నించిన న్యాయవాదిపై జీవితకాల నిషేధం విధించాలి**
**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**



వేములవాడ,అక్టోబర్ 07(నిజం చెపుతాం) వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై సోమవారం ఓ లాయర్ దయాస్ వద్దకు వెళ్లి షూ తీసి ఆయనపై విసిరేందుకు ప్రయత్నించడం రాజ్యాంగంపై దాడి అని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. మంగళవారం దాడికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులతో నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజే పై దాడికి యత్నించిన లాయర్ పై జీవితకాల నిషేధం విధించాలని, భారత రాజ్యాంగ రక్షకుడైన చీఫ్ జస్టిస్ పై దాడిపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కట్కం జనార్దన్, క్రీడల కార్యదర్శి మనోహర్,నాగుల సత్యనారాయణ ,విద్యాసాగర్ రావు,దేవేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి




వేములవాడ,అక్టోబర్ 07,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొమరం భీం వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అయినను స్మరించుకుంటూ జల్, జమీన్, జంగిల్ నినాదంతో అటవీ సంపదను కాపాడుతూ బ్రిటిష్ వాళ్ళ గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన గోండు వీరుడు కొమరం భీమ్ 85వ వర్ధంతిని పురస్కరించుకొని ఈ రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆర్. శేఖర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యు. రవీందర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన



మునుగోడు అక్టోబర్ 07 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజులశ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నిర్వహించడం జరిగింది. బీసీ రిజర్వేషన్ చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిఆనగంటి కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుంటోజి వెంకటాచారి, మాట్లాడుతూ ఖబర్దార్ మాధవరెడ్డి మా బీసీల పట్ల మీ కుట్ర ను మానుకోవాలని వారు హెచ్చరించారు బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు సామాజిక వర్గాన్ని చెందినటువంటి మాధవరెడ్డి, గోపాల్ రెడ్డి బీసీల నోటి ముద్దను గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని అంతేకాకుండా అసెంబ్లీలో చట్టం చేసిన బీసీ బిల్లును గవర్నర్ ఆమోదించకుండా అలాగే ఉండడం చాలా విడ్డూరం అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకన్న కొండా మల్లేష్, బక్క కృష్ణయ్య, పంతంగి వెంకన్న, తన్నీరు, నందివర్ధన్, బైరవని భానుప్రసాద్, కొమురవెల్లి నాయి తదితరులు పాల్గొన్నారు...

# ఆలేరు సాయిబాబా దేవాలయంలో 25వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ



ఆలేరు, అక్టోబర్ 7 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయం 25వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.ప్రాతఃకాలంలో భక్తుల నినాదాలతో, వేదమంత్రాలతో ప్రారంభమైన ఈ కార్యక్రమం భక్తిపరమైన వాతావరణాన్ని నెలకొల్పింది.ముందుగా సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక అభిషేక పూజలు,పంచామృతాభిషేకం,పుష్పార్చనలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ గణపతి కుబేర మహా యజ్ఞం వేదపండితుల నేతృత్వంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రత్యేకంగా హాజరై సాయిబాబా అభిషేక సేవలో పాల్గొన్నారు.భక్తులతో కలసి పూజలు నిర్వహించిన ఆయన మాట్లాడుతూ సాయిబాబా ఆశీస్సులతో ఆలేరు ప్రాంతం అభివృద్ధి చెందాలి.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో శాంతి, సామరస్యాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ సభ్యులు అశోక్,మురారి శెట్టి రాజేశ్వర్, సముద్రాల సత్యం,సముద్రాల శ్రీనివాస్,టీఆర్ఎస్ నాయకులు సరబు సంతోష్,జింకల రామకృష్ణ,పంతం కృష్ణ,ఆడెపు బాలస్వామి,బేతి రాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపి గూటికి చేరిన వైసీపీ నాయకులు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం),చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. అక్టోబర్ 7: నిజం చెపుతాం న్యూస్..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలోని ఆదివారపు పేటకు చెందిన వైసీపీ ఎంపీటీసీ, గ్రామ కన్వినర్, ఇతర వైస్సార్సీపీ నాయకులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపి పార్టీలోకి చేరారు. వీరందరినీ మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో ఆదివారపుపేట వైసిపి ఎంపీటీసీ బల్ల సుధాకర్ రావు, గ్రామ కన్వీనర్ అల్లక భాస్కరరావు, పంచాయతీ వార్డు మెంబర్ యర్రా సత్తిబాబు, పిచ్చుక వీరభద్రరావు, మచ్చ వెంకటేశులు, ఉప్పు గంగాధరం, నక్కిన చంద్రరావు, ఏడెల్ల శ్రీను, వరప్రసాద్ తో పాటు 20 మందికి పైగా తెలుగుదేశం పార్టీలో చేరారు. కూటమి ప్రభుత్వంపై, మంత్రి సుభాష్ నియోజవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై వైసిపి పార్టీని వీడి తెలుగుదేశంలో చేరామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సంక్షేమం సమపాళ్ళలో జరుగుతుందని విశ్వసించి, సీఎం చంద్రబాబుపై అపారమైన నమ్మకంతో పార్టీలోకి రావడం సంతోషకరమన్నారు. ఆదివారపుపేటలో ఉన్న చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నా మన్నారు. గత వైసిపి ప్రభుత్వం బీసీల నడ్డి విరిచిందని వారికోసం ఉద్దేశించిన ఆదరణ పథకాన్ని ఎత్తివేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1000 కోట్లతో ఆదరణ పథకాన్ని తిరిగి పునః ప్రారంభించా మన్నారు. బీసీలకు సంబంధించిన అన్ని పథకాలు ఎత్తివేసి వైసిపి అత్యంత హేయంగా పాలించిందన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా ఉండి, వారి అభివృద్ధికి పెద్దపీట వేసి వేశామన్నారు. హామీల్లో భాగంగా మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి రూ. 25 వేలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చందకన్న బాబులు, కొండా పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలు పరిష్కారానికి కృషి-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో...అక్టోబర్ 7.. నిజం చెపుతాం న్యూస్...ఓఎన్జీసీ చమురు సంస్థ కార్యకలాపాల వల్ల నష్టపోయిన మత్స్యకారులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ కె గంగవరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మత్స్యకారులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను వివరిస్తూ ఓఎన్జిసి అధికారులు నష్టపరిహారం చెల్లించే విషయంలో వివక్షత చూపిస్తున్నారని, దిగువ ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులకు ఇటీవల సంభవించిన దరియాలతిప్ప బ్లో అవుట్ విషయంలో వర్తించే నష్టపరిహారమును ఎగువ ప్రాంత మత్స్య కారులకు కూడా వర్తింపజేయాలని పైపు లైన్ విషయంలో ఇచ్చిన విధంగా బ్లో అవుట్ విషయంలో కూడా నష్టపరిహారం గతంలో మాదిరిగా వర్తింపచ్చేయాలని మత్స్యకారులకు నష్టపరిహారం పంపిణీలో అసమానతలు పాటిస్తున్నారని అన్నారు. యానం వద్ద పైపులైన్ వేసి డ్రిడ్జింగ్ చేయడం వల్ల తామంతా జీవనోపాధి కోల్పోయామన్నారు. ఓఎన్జిసి చమురు సంస్థ కొత్తగా మరో పైపులైన్ వేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని, గతంలో పైపులైను వేసినప్పుడు ఇచ్చిన నష్టపరహారాన్ని అన్ని మత్స్యకార గ్రామాలకు ఇచ్చేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ స్పందిస్తూ మత్స్యకారులు నష్టపోకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి చిట్టిబాబు, పెమ్మాడి సత్తిబాబు, కోటిపల్లి సర్పంచి ఓలేటి సుబ్రహ్మణ్యం, దోమ ఆదినారాయణ, పెమ్మాడి సాల్మన్ రాజు, పంతాడి రమేష్ వర్మ, కోటిపల్లి,కూళ్ల,దేంగేరు, మసకపల్లి, బ్రహ్మపురి, వాసాల రేవు, కోట తదితర గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ గ్రామంలో క్షేత్రపాలకుడు కు అభిషేకం



హుజూర్నగర్ మండలం అక్టోబర్ 7 నిజం చెపుతాం న్యూస్ రూరల్


హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామములో వేచి ఉన్న శ్రీ ఆది వరహా లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి వారి దేవస్థానము నందు కొలువై ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి వారికి పౌర్ణమి సందర్భంగా పంచామృతం అభిషేకం తదనంతరం అనంత పద్మ స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది అలాగే క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి కి ఈరోజు పౌర్ణమి సందర్భంగా మూల విరాట్లకు మరియు శ్రీ గోదా అమ్మవారికి శ్రీ అనంత పద్మ స్వామి వారికి క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతం అభిషేకం 108 తమలపాకులుచే ఆకు పూజ గంధం సింధూరం పానకం పండ్లు నారికేలము పులిహోర వడమాల ప్రసాద నివేదనతో అలంకరణ సాహిత్య పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు గుండా జనార్ధన్ పద్మ దంపతులు సకినాల రజనీకాంత్ అమల దంపతులు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడం బై హరీష్ కుమార్ ఆచార్యులు శ్రీనివాసచార్యులు యరగాని గురవయ్య సురభి సైదులు తెల్ల మేకల వెంకటేశ్వర్లు సిద్దల ప్రవీణ్ నరేష్ మరియు లక్ష్మి అరుణమ్మ ఆలయ సిబ్బంది కిరణ్ గౌడ్ రమేష్ ఉపేందర్ తదితర సిబ్బంది అయ్యప్ప స్వాములు భక్తులు అతిశంకలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు

# మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే మాదిగలకు క్షమాపణ చెప్పాలి

కోదాడ, అక్టోబర్ 07( నిజం చెపుతాం)పొన్నం ప్రభాకర్ కాన్ఫరెన్స్ మీటింగ్ లో గౌరవనీయులు సాంఘిక సంక్షేమ వికలాంగుల సంక్షేమ మినిస్టర్. లక్ష్మణ్ కుమార్ గారిని దున్నపోతుని హవేలన చేసి మాట్లాడినందుకు వెంటనే పొన్నం ప్రభాకర్ మినిస్టర్ పదవిని బర్తరాఫ్ చేయాలని. డిమాండ్ చేస్తూ ఈ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం మాదిగలు 18 లక్షల మంది మాదిగలు ఈ రాష్ట్రంలోని ఉన్నందున. వారిని అవమానపరిచినట్లే అయినది కాబట్టి ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని వెంటనే పొన్నం ప్రభాకర్ గారు లక్ష్మణ్ గారికి క్షమాపణ చెప్పాలి లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహించి పొన్నం ప్రభాకర్ ఇంటిని ముట్టడిస్తామని. ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ. హెచ్చరించనారు ఈ కార్యక్రమలో రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ కందుకూరి నాగేశ్వర మాదిగ జిల్లా కార్యదర్శి బొల్లె పోగు స్వామి. పెడమర్తి బాబురావు సోమ పంగుశ్రీను ఏర్పుల చిన్ని వినయ్ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ మోర్ సూపర్ మార్కెట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి








**- కన్స్యూమర్ యాక్టివిస్ట్,క్యాట్కో మెంబర్ బంకల రవీందర్**

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 07 (నిజం చెపుతాం)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మోర్ సూపర్ మార్కెట్లో గోల్డ్ డ్రాప్ సన్ఫ్లవర్ ఆయిల్ ధర 169/-తీసుకున్నారు. బయట చిన్న కిరాణా షాపుల్లో 148 రూపాయలు తీసుకుంటున్నారు. ఇలా పేద ప్రజలను ఇబ్బందులను గురిచేస్తున్న మోర్ సూపర్ మార్కెట్ పై నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి. ఆసిఫ్ అనే కస్టమర్ నష్టపోవడం జరిగింది. ఆసిఫ్ అనే కస్టమర్ కన్స్యూమర్ టీం ను ఆశ్రయించడం జరిగింది. ఇలా చేసినందుకు



కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ గోపాల్ నారాయణ, మరియు కన్స్యూమర్ యాక్టివిస్ట్ బంకల రవీందర్ నాగర్ కర్నూల్ మోర్ సూపర్ మార్కెట్ యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడడం జరిగింది. రేట్లు సరిచూసుకోవాలని మరియు జిఎస్టి చూసుకోవాలని లేనిచో బిల్లుపై కేసు 1915 కన్స్యూమర్ ఆన్లైన్లో కేస్ ఫైల్ చేయడం జరుగుతుందని కన్స్యూమర్ యాక్టివిస్ట్ బంకల రవీందర్ తెలిపారు.

# శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యం

**- ఇంపాక్ట్ ట్రైనర్ వీరవెల్లి శ్రీలత.**



నేరేడుచర్ల, అక్టోబర్ 7/నిజం చెపుతాం:నేరేడుచర్ల గవర్నమెంట్ హాస్పిటల్ నందు మంగళవారం ఆశా వర్కర్లు తో మీటింగ్ కండక్ట్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఇంపాక్ట్ ట్రైనర్నారీసెల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం,ప్రతినిత్యం ఆశ వర్కర్లు హాస్పిటల్ సిబ్బంది అంతా కూడా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటున్నారు కానీ వారి పని ఒత్తిడి వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది అది వారికే కాదు వారి దగ్గరికి వచ్చే ప్రతి ఒక్క పేషెంట్ కి కూడా అవసరం శారీరక ఆరోగ్యం బాగుండాలంటే మంచి ఆహారపు అలవాటు చేసుకోవాలి, సెల్ ఫోన్ వాడకం తగ్గించడం , మనకు లేని వాటి గురించి కాకుండా మనలో ఉన్న వాటి గురించి ఆలోచించడంచిన్న చిన్న ఆనందాలను కుటుంబ సభ్యులతో పంచుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం కూడా కుదుటపడుతుంది. మహిళలు శారీరక ఇబ్బందులు తగ్గించుకుంటూ మానసికంగా స్ట్రాంగ్ గా ఉండాలని ఆశ వర్కర్లు చుట్టుపక్కల ప్రదేశాలకు వెళ్ళినప్పుడు గర్భిణీ స్త్రీలకు కూడా ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని తెలిపారు కల్తీ కల్లు ,సారా లాంటి మత్తు పానీయాల జోలికి వెళ్లకూడదని, వాటి వల్ల జరిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రైనర్ కొత్త లక్ష్మణ్, వైద్య అధికారి డాక్టర్ నాగిని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ కే ధనమ్మ, దైద వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ జీఎం నరసయ్య, విద్యా రచన అంజలి మరియు ఎంతోమంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ గౌడ సంఘం పట్టణ కమిటీని నియమించడం జరిగింది



ంహుజూర్ నగర్ అక్టోబర్ 7 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణం గౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం హుజూర్ నగర్ శ్రీశ్రీశ్రీ కంతమహేశ్వర స్వామి సురమాంబ తల్లి గుడిలో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు గౌడ్, ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు వల్లపుదాసు నాగరాజు గౌడ్ అధ్యక్షతన జై గౌడ పట్టణ ఉపాధ్యక్షుడిగా కప్పల హరికృష్ణ గౌడ్ నీ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా జై గౌడ సహాయ కార్యదర్శి కొండా హరీష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఈ జై గౌడ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని, నా వంతు సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. పట్టణ సహాయ కార్యదర్శి గా బొడ్డు పృధ్వి గౌడ్, కార్యవర్గ సభ్యులుగా మరికంటి రాంబాబు గౌడ్, బొడ్డు శేషు గౌడ్ నీ,నియమించడం జరిగింది.

# ఆకుకూరలు చిరుధాన్యాలు ఆరోగ్యనీకి ఎంతోమేలు

**- అంగన్వాడి సూపర్వైజర్ సోమమ్మ**



హుజూర్ నగర్ అక్టోబర్ 7 నిజం చెపుతాం న్యూస్ పోషణ మాసం సందర్భంగా గోవిందపురం 1 అంగన్వాడి సెంటర్ నందు అంగనవాడి టీచర్ సిహెచ్ శాంతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ సోమమ్మ హాజరయ్యారు ఆమె మాట్లాడుతూ. ఆరోగ్యమే మహాభాగ్యం .అని పెద్దలు చెప్పిన విధంగా మనకు అతి సమీపంగా లభించే పదార్థాలు పండ్లు ఆకుకూరలు చిరుధాన్యాలు ఇవి మనిషికి ఎంతో ఉపయోగపడతాయి ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాలింతలకు ఇవి తినడం ద్వారా ఎన్నో పోషకాలు (ప్రోటీన్స్ విటమిన్స్ పుష్కలంగా లభిస్తాయి మాంసం కంటే అధికమైన ప్రోటీన్స్ ఆకుకూరలు చిరుధాన్యాల.లో దాగి ఉన్నాయి ఇవి తినడం ద్వారా మనిషి ఆరోగ్యంగాను హుషారుగాను ఉంటారూ మీరు ఆరోగ్యంగా ఉంటే మీ పిల్లలు వారు కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటారూ అనారోగ్యం బారిన పడకుండా ఇవన్నీ మీకు ఎంతో దోహదపడతయి మనిషికి ఆరోగ్యంగా ఉంటే ఏదైనా చేయగలరు ఏదైనా సాధించగలరు కాబట్టి ప్రతి ఒక్కరు ఆరోగ్యమే మీ లక్ష్యంగా భావించి వాటికోసం కఠోరమైన శ్రమపడి ఆరోగ్యాన్ని సాధించాలని గర్భిణీ స్త్రీలు చిన్నచిన్న వాకింగ్ ల ద్వారా కూడా ఎంతో ఉపయోగం ఉందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా మరియ రాణి గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు

# దిర్శించర్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ ట్రైనింగ్




నేరేడుచర్ల, అక్టోబర్ 7/నిజం చెపుతాం :ఎంపీపీ ఎస్ దిర్శించర్లప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ ట్రైనర్స్ పోలిశెట్టిశ్రీధర్ వీరవెల్లిశ్రీలత విద్యార్థులకు గుడ్ హ్యాబిట్స్ గుడ్ పేరెంటింగ్ వాల్యూస్ గుడ్ ఫుడ్ హ్యాబిట్స్ గురించి విద్యార్థులకు శిక్షణ ఇవ్వటం జరిగింది విద్యార్థులు మంచి అలవాట్లు ఆహారపు అలవాట్లను ఏర్పరచుకొని జీవితంలో ముందుకెదగాలని సూచించడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస రెడ్డి ఉపాధ్యాయ బృందం సంధ్యారాణి నాగవాణి స్వాతి రాములు పాల్గొన్నారు.

# సూర్యాపేటజిల్లాపీఆర్టీయూ.టీయస్ గౌరవ ఆధ్యక్షులుగా కొణతం వెంకటరెడ్డి నియామకం






సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల,అక్టోబర్ 7/నిజం చెపుతాం:ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ పిఆర్టీయూ
టి యుస్. సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షునిగా కొణతం వెంకటరెడ్డి ని సూర్యాపేట జిల్లా కార్యవర్గం నియామకం చేయనైనది. సోమవారం సూర్యాపేట జిల్లా పిఆర్టియు శాఖ సమావేశంలో ఉపాధ్యాయ సంఘం శాసనమండలి సభ్యులు. పింగలి శ్రీపాల్ రెడ్డి పీఆర్టీయూ టీయస్ రాష్ట్ర అధ్యక్షులు పులంగం దామోదర్ రెడ్డి ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ ఆదేశాల మేరకు జిలా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ జిల్లా కార్యవర్గం ఆమోదంతో నేరేడుచర్లకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొణతం వెంకటరెడ్డి,యస్.ఎ. గణితం,జి.ప.ఉ.పా.నేరేడుచర్ల ని సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ప్రకటించడం జరిగింది. కొణతం వెంకటరెడ్డి 1998వ సంవత్సరం నుండి పీఆర్టీయూ టీయస్ సంఘంలో ఏకసభ్యత్వం కలిగి సంఘ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని,ఐదు సంవత్సరాలు నూతన పాలకవీడు మండలానికి తొలి పీఆర్టీయూ టీయస్ అధ్యక్షుడిగా,ఉమ్మడి నల్గొండ జిల్లా పీఆర్టీయూ టీయస్ జిల్లా కౌన్సిలర్గా, ఉమ్మడి రాష్ట్రంలో పీఆర్టీయూ టీయస్ రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా పీఆర్టీయూ టీయస్ సంఘ పటిష్ఠతకు చేసిన సేవలను గుర్తించి" పీఆర్టీయూ టియుఎస్ సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షుడి కొణతం వెంకట్ రెడ్డి ఎన్నుకోవడం జరిగింది. వెంకట్ రెడ్డి పిఆర్టియు సంఘ బలోపేతంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏకం చేసి పిఆర్టియు సంఘ బలోపేతంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏకం చేసి పిఆర్టియు సభ్యత్వం తీసుకునేలాగా కృషి చేసి సంఘం నుంచి ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు విద్యార్థులకు గణిత బోధనలో ఎంతో విద్యార్థులకు నైపుణ్యత పెంచి గత సంవత్సరం జిల్లా పరిషత్ నేరేడుచర్ల పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో గణితం సబ్జెక్టులో విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు గణిత ఉపాధ్యాయుడు కొణతం వెంకట రెడ్డి విద్యార్థులకు మొదటి బహుమతి,రెండో బహుమతి, తృతీయ బహుమతి, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దండుగుల ఎల్లయ్య , మేకల రాజశేఖర్ గారు,గోదేశి దయాకర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ యూసఫ్ ,పాలకవీడు మండలం శాఖ అధ్యక్షుడు కొండా బాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి గంధం ధర్మరాజు పాలకవీడు మండల అసోసియేట్ అధ్యక్షులు అంజయ్య , అనంతగిరి మండల అధ్యక్షులు మొహమ్మద్ జహీర్ ఖాన్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రగడ శేఖర్ ,సీనియర్ నాయకులు నాగ శంకర్ , రాజేష్ , నాయిని శ్రీనివాస్ , మట్టి కొండయ్య, నాగరాజు ,మొక్కరమేష్ ,నారాయణ రెడ్డికిరణ్కుమార్,గోలితిరుపతయ్య ,సూర్యం ,సాదు బ్రహ్మానందం ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి కి అభినందనలు తెలిపారు .

# నేరేడుచర్ల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా కాపర్తి శ్రీను.**



నేరేడుచర్ల, అక్టోబర్ 7/నిజం చెపుతాం: నేరేడుచర్ల నాయి బ్రాహ్మణ సేవా సంఘం మంగళవారం టౌన్ హాల్ లో సమావేశంలో నూతన కమిటీ అధ్యక్షులుగా కాపర్తి శీను, గౌరవ అధ్యక్షులుగా మొగిరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జంపాల శ్రవణ్ కుమార్, కోశాధికారి దేవులపల్లి కార్తీక్, ఉపాధ్యక్షులు కేతువరపు రాంప్రసాద్,ఉపాధ్యక్షులు తిరుమలగిరి నాగయ్య,సహాయ కార్యదర్శి సమ్మెట వెంకన్న, కార్యదర్శి మొగరాల ఉదయ్, కార్యదర్శి మెడిసినమెట్ల రాజు, నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నేరేడుచర్ల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన అధ్యక్షుడు కాపర్తి శీను మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి కృషి చేస్తాను, రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణల ను రాజకీయంగా ఆర్థికంగా విద్య వైద్యం లో అవకాశాలు కల్పించాలని నాయి బ్రాహ్మణ ప్రత్యేకత కులవృత్తిని అభివృద్ధికి చట్టం ఏర్పాటు చేయాలి కోరారు, ఈ కార్యక్రమానికి మాజీ అధ్యక్షుడు మొగరాల వాసు, జంపాల వెంకన్న హుజూర్నగర్ నియోజకవర్గం యూత్ లీడర్ సతీష్ మిడిసినమెట్ల మెట్ల , మేడిపల్లి నాగయ్య, పేరూరి సైదులు, పిల్లుట్ల లక్ష్మణ్ ,ధన మూర్తి ,కృష్ణ వీరబాబు, శివ, తిరుమలగిరి నాగేశ్వరరావు నాని తదితరులు పాల్గొన్నారు

# కొమురం భీం పోరాట స్ఫూర్తి అందరిలో రావాలి

**- నిజాం పాలనలోనే జల్ జంగల్ జమీన్ నినాదంతో పోరాడిన మన జిల్లా బిడ్డ కొమురం భీం**



నేరడిగొండ అక్టోబర్ 07(నిజం చెపుతాం) కొమురం భీం జ్ఞాపకార్థం రూ. 25 కోట్లతో జోడేఘాట్ లో మ్యూజియం ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ది.జల్ జంగల్ జమీన్ కోసం పోరాడుతూ ప్రాణాలు వదిలిన ఆదివాసీ ఆరాధ్య దైవం శ్రీ కొమురం భీం 85వ వర్ధంతి సందర్భంగా నెరడిగొండ మండలంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ కోసం పోరాడిన ఆదివాసీ ఆరాధ్య దైవం కొమురం భీం జ్ఞాపకార్థం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ లో గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 25 కోట్లతో మ్యూజియం నిర్మించారని గుర్తుచేశారు. మావ నాటే మావ రాజ్ కళను సాకారం చేసి వారి గ్రామాల్లో వారికే అధికారం ఇచ్చిన ఘనత కేసీఆర్ దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి!!

**- జన్నారం మండలంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం**
**- ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ - భుక్య జాన్సన్ నాయక్**





జన్నారం, అక్టోబర్ 07,(నిజం చెపుతాం న్యూస్)
స్థానిక సంస్థల ఎన్నికల్లో జన్నారం మండలంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం అని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ భూక్యా జాన్సన్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. జన్నారం మండలంలో పలువురు కాంగ్రెస్,బీజేపీ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని గులాబీ ఖండువ కప్పి జాన్సన్ నాయక్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముందుకు వెళ్ళి ఓట్లు అడిగే పరిస్థితి లేదని ఒక యూరియా బస్తా ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. రైతులకు సమయానికి యూరియా ఇవ్వని ప్రభుత్వం ప్రజలకు ఏమి న్యాయం చేస్తుందని రెండేళ్ల పాలనలో చేసింది శూన్యమని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా కలిసి కట్టుగా జడ్పిటిసి ఎంపిటిసి స్థానాల గెలుపుకై పనిచేయాలనీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలోనే ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీం వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన భూక్యా జాన్సన్ నాయక్!!



జన్నారం,అక్టోబర్ 07,(నిజం చెపుతాం న్యూస్)
జల్,జంగల్,జమీన్ నినాదంతో అడవి బిడ్డల హక్కులకోసం పోరాడిన పోరాట యోధుడు కొమురం భీం వర్ధంతి సందర్భంగా ఈరోజు జన్నారం మండలంలోని ఇంధన్ పల్లిలోని కొమురం భీమ్ చౌరస్తా వద్ద కొమురం భీం విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్. ఈ సందర్భంగా భీం విగ్రహానికి పూలమామాలు వేసి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ స్వపరిపాలన కోసం,ఆదివాసీ హక్కులకోసం ఆనాటి పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ఒక గొప్ప వీరుడు కొమురం భీం అని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల సాధనకోసం కృషిచేసిన భీం పోరాట స్ఫూర్తి నేటికీ ఆదర్శమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొమరం భీముకు ఆదివాసుల ఘన నివాళి



ఇచ్చోడ అక్టోబర్ 07,(నిజం చెపుతాం)మండల కేంద్రంలోని కొమరంభీమ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఆదివాసీ నాయకులు కుమారం కొటేషన్ మార్కెట్ చైర్మన్ మంగళవారం ఆయన మాట్లాడుతూ నిజం పాలనకు వ్యతిరేకంగా కొమరం భీమ్ చేసిన పోరాటాన్నిజల్, జంగల్, జమీన్ అనే నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం నైజం సర్కారుతో విరోచితంగా పోరాడి అమరుడైన ఆదివాసీల ఆరాధ్యాదైవం,జెఅమరజీవి కుమురం భీం 85వ వర్ధంతిసందర్భంగా ఆ పోరాట యోధుడికి ఇవే మా ఘన నివాళులు అర్పించిన ఆదివాసీ నాయకులు బోథ్,సొనల, గుడిహత్నూర్,నేరడిగొండ ,బజార్హత్నూర్, తాంసి , తలమడుగు, భీంపూర్ మండలతో పాటు గ్రామాలలో కొమురం భీమ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మోసం శంభు సార్ మేడిగూడ , ఆత్ర మహేందర్ తుడుం దెబ్బఅధ్యక్షులు, మడవి భీమ్ రావు రేయ్ సెంటర్ పటేల్, కాట్లే విట్టల్ రామ్ సెంటర్ నెంబర్, చాకటి పవన్, సిడం మురళీకృష్ణ, ప్రకాష్ రాజ్ గుండు ఉద్యోగ సంఘ అధ్యక్షులు, రమేష్, పోశెట్టి బిఎస్పి రామ్ సెంటర్ గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో కొమరం భీంకు ఘన నివాళులు



అదిలాబాద్ అక్టోబర్7(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా కేంద్రంలో కొమరం భీమ్ 85వర్ధంతి పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం అదిలాబాద్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు గాలి పెల్లి నాగన్న ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఆయన సేవలను స్మరించుకొని నివాళులర్పించారు . గాలి పెల్లి నాగన్న మాట్లాడుతూ కొమరం భీమ్ చేసిన పోరాటాన్ని, జల్ జమీన్ జంగిల్, నినాదంతో ఆదివాసి తరపున ఆయన చేసిన అలుపెరుగని పోరాటాన్ని మరువలేని ఆయన అన్నారు. కార్యక్రమంలో ,టౌన్ ప్రెసిడెంట్ తోకల గంగమ్మ, ఆదిలాబాద్ మండల్ అధ్యక్షులు జక్కుల సుభాష్, తలమడుగు మండల్ అధ్యక్షులు సోమా గంగారెడ్డి, గుడియత్నూర్ మండల్ అధ్యక్షులు మహేందేర్, మావలా మండలం ప్రధాన కార్యదర్శి బొంపాలా రవి, పట్టణం యూత్ అధ్యక్షుడు నూనెవార్ సతీష్, ఆదిలాబాద్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ఓసా ప్రమోద్ పటేల్,పట్టణ ఉపాధ్యక్షుడు నిరటి పెంటన్న, అర్జున కౌర్, అమీనా బేగం, నల్ల సాయికుమార్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో అదిలాబాద్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న, టౌన్ ప్రెసిడెంట్ తోకల గంగమ్మ, ఆదిలాబాద్ మండల్ అధ్యక్షులు జక్కుల సుభాష్, తలమడుగు మండల్ అధ్యక్షులు సోమా గంగారెడ్డి, గుడియత్నూర్ మండల్ అధ్యక్షులు మహేందేర్, మావలా మండలం ప్రధాన కార్యదర్శి బొంపాలా రవి, పట్టణం యూత్ అధ్యక్షుడు నూనెవార్ సతీష్, ఆదిలాబాద్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ఓసా ప్రమోద్ పటేల్,పట్టణ ఉపాధ్యక్షుడు నిరటి పెంటన్న, అర్జున కౌర్, అమీనా బేగం, నల్ల సాయికుమార్ తదితరులు ఉన్నారు.

# కపాస్ కిషన్ యాప్ పై రైతుల ఆగ్రహం సదస్సును బహిష్కరించిన అన్నదాతలు



ఇచ్చోడ అక్టోబర్ 08,(నిజం చెపుతాం) బజార్హత్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలు మంగళవారం కపాస్ కిషన్ యాప్ పై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు రైతులు బహిష్కరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. సిసిఐ ద్వారా ప్రవేశపెట్టిన కాపాస్ కిషన్ యాప్ రైతుల పాలిట శాపంగా మారిందని పేర్కొన్నారు. నిరక్షురాసులైన రైతుల వద్ద స్మార్ట్ ఫోన్లు లేవని, మారుమూల గ్రామాల కు సిగ్నల్స్ సైతం సరిగా రావడం లేదని వాపోయారు. స్లాట్ బుకింగ్ విజనంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని భజన అధికారి కి రైతులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామస్తులు, రైతులు తదితరులున్నారు.

# సెకండరీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో అక్టోబర్ 7




(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)లక్ష్యాలను అధిరోహించడానికి విద్యార్థికి చదువే మార్గదర్శం డీఈవో దర్శనం భోజన్ననిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులకు సూచనలు: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా కష్టపడి ఇష్టంగా చదవాలి అని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి వారం స్లిప్ టెస్టులు పెట్టాలని ఆదేశించారు. ఉపాధ్యాయులతో సమావేశం: అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి, అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం తరగతులు నిర్వహించాలని తెలిపారు. అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులకు %ుూవీ% పి టి ఏం సమావేశాలు నిర్వహించి, వారి ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం- రాగి జావ అమలు: మధ్యాహ్న భోజన పథకం అమలు సక్రమంగా ఉండాలని, అందుబాటులో ఉన్న రాగి జావను వారంలో రెండు రోజులపాటు ప్రత్యేకంగా కేటాయించి అమలు చేయాలని డీఈఓ కోరారు. విద్యార్థులందరూ పౌష్టికంగా ఎదిగేలా చూడాలన్నారు. రికార్డుల తనిఖీ: పాఠశాలకు సంబంధించిన పలు రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. ఫార్మేటివ్ 1 2 మార్కులను స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆర్. అశోక్ వర్మ, మండల తహసిల్దార్ శ్రీలత, మండల అభివృద్ధి అధికారి రాధ, సెక్రటరీ రాజు వర్మ, పంచాయతీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీ సుధాకర్ పాల్గొన్నారు.

## బతుకమ్మను చక్కెటి నృత్యాలతో సగనంపుతున్న యువతులు



ఇచ్చోడ అక్టోబర్ 7(నిజం చెపుతాం) మండల కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీ లో సోమవారం రాత్రి బతుకమ్మ పండుగ సంపదలను, సాంస్కృతిని ప్రతి భిందిస్తుందని మహిళల తెలిపారు. సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాలంటున్నాయి. పూలతో బతుకమ్మను రకరకాల పూలతో అందంగా అలంకరించి ఒక దగ్గర బతుకమ్మను తీరక పువ్వులతో పేరించి, మధురమైన పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ జానపదాల గీతాలతో మహిళలు సందడి చేశారు . ఈ సంబరాలలో మహిళలు, వృద్ధులు, పిల్లలు,తో పాటు పెద్దలు బతుకమ్మను నిమర్జనం చేశారు.

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ పై మనువాద శక్తుల దాడి అమానుష చర్య



లోకేశ్వరం, అక్టోబర్ 07(నిజం చెపుతాం ) కుల వివక్ష వ్యతిరేక సంఘం నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లోకేశ్వరం జోహాపూర్ గ్రామం లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. భారత దేశ అత్యున్నత న్యాస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై మత ఉగ్రవాది రాకేష్ కిషోర్ అనే న్యాయవాది తన బూటు విసిరి దాడికి పాల్పటాన్ని , జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డి. పోశెట్టి మాట్లాడుతూ ఈ దాడి భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా చూడాలన్నారు. ఈ ఘటన దేశం యావత్తు ఉలికి పాటుకు గురిచేసిందన్నారు. ఇది యాదృచ్చికంగా జరిగింది కాదు.మనువాద ఆర్ఎస్ఎస్ ముసుగులో పథకం ప్రకారం గవాయ్ ని హత్యచేయాలనే కుట్రతోనే చేసిన దాడిగా చూడాలన్నారు. సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులోనే సీజేఐపై భౌతిక దాడికి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజుగా అభివర్ణించారు.న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు రాజ్యాంగానికి లోబడి కాకుండా మతం,దేవుళ్ళు,సనాతన ధర్మానికి లోబడి ఉండాలని ఆర్ ఎస్ ఎస్, బీజేపీ లు విస్తృతంగా ప్రచారం చేయడం వల్లనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయన్నారు. మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సే ను పూజించాలని చెప్పే భావజాల వ్యాప్తి వలన మత ఉగ్రవాదులు పెరిగి దాడులకు పూనుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజాస్వామ్యవాదులు, లౌకిక శక్తులు ఈ దాడిని ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మూతన్న, గజ్జన్న, శ్రీనివాస్, చిన్నన్న, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతి ఘనంగా వేడుకలు నిర్మల్ జిల్లా ఎస్పీ



అక్టోబర్ 7 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం జిల్లా పోలీసు కార్యాలయంలో పర్గత్ దివస్పవిత్ర రామాయణ మహాకవ్యంతో ధర్మ మార్గాన్ని చూపిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలుమహర్షి వాల్మీకి జీవితం..ప్రతి మనిషిలో మార్పుకు ప్రేరణ.”ఏ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో నేడు పర్గత్ దివస్ సందర్భంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్,మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనిషి జీవనానికి మార్గదర్శక గ్రంథమని, ఆయన చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికి కూడా ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు.ఆయన చూపిన ఆధ్యాత్మిక, నైతిక విలువలను
ప్రతిఒక్కరు తమ జీవితంలో ఆచరించాలి, అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,ఏ ఓ యూనస్ అలీ, ఆర్ ఐ లు, ఆర్ ఎస్ఐలు, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.ం

## బాసరలో దొంగతనాలకు చెక్ పెడతామన్న జిల్లా ఎస్పీ







అక్టోబర్ 7 నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం బాసరలో పెరుగుతున్న దొంగతనాలపై పోలీసుల కట్టుదిట్టమైన చర్యలుగ్రామంలో రాత్రిపూట జాగారం చేస్తున్న ప్రజలకు ధైర్యం చెప్పి, భరోసా కల్పించిన బాసర పోలీసులు బాసర గ్రామంలో ఇటీవల దొంగతనాల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామస్తులు రాత్రి పూట కాలనీలో కూర్చొని జాగారం చేస్తూన్నారు. ఈ విషయం తెలుసుకున్న భైంసా ఇంచార్జి ఎస్హెచ్ఓ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాత్రి సమయంలో స్వయంగా గ్రామానికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. గ్రామస్తులకు ధైర్యం చెప్పిన భైంసా ఇంచార్జి ఎస్హెచ్ఓ సాయి కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించారు. దొంగలను త్వరలోనే పట్టుకొని తగిన చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు.

## ఆపదలో ఆదుకుంటున్న ఉప్పల ట్రస్ట్



మాడ్గుల అక్టోబర్ 07 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని అన్నే బోయనపల్లి గ్రామానికి చెందిన పోలే గంగయ్య ఇటీవల మృతి చెందాడు. గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి తాజా మాజీ జెడ్పిటిసి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మృతుని కుటుంబానికి ఆయన ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య (చంటిబాబు),జంగయ్య గౌడ్, కావలి చంద్రయ్య, దాసరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊరులో సీసీ కెమెరాల ఏర్పాటు



నిజం చెపుతాం న్యూస్ (కడ్తాల్) : మండల పరిధిలోని చరికొండ గ్రామ పంచాయతీలో గల బోయిన్ గుట్ట తాండ లో ఊర్నిండా కన్నె అనే కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యువ నాయకులు అంజి నాయక్ తన గ్రామ ప్రజల మీద మక్కువతో గ్రామంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నియంత్రించడానికి తన సొంత డబ్బులు వెచ్చించి ఊరు నిండా కన్నే అనే నినాదంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఈ సీసీ కెమెరాల ఏర్పాటుకు కడ్తాల్ సీఐ గంగాధర్ , ఎస్సై వరప్రసాద్ సహకరించినట్లు అంజి నాయక్ తెలియజేశారు.

# ప్రత్యేక రైలులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల యాత్ర

**- తమిళనాడు, కేరళలోని దేవాలయాలు, పంచ ద్వారక, మహాదేవ్, జ్యోతిర్లింగాల దర్శనం**
**- ఒక యాత్ర నవంబర్ 16, ఇంకో యాత్ర 26వ తేదీన ప్రారంభం**



సోమాజిగూడ, అక్టోబర్ 7(నిజం చెప్తాం): ప్రత్యేక రైలులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల యాత్ర ఈ నవంబర్లో ప్రారంభించనున్నామని భారతీయ రైల్వేస్ భారత్ గౌరవ ట్రైన్, సౌత్ స్టార్ రైల్ డైరెక్టర్ విఘ్నేష్ తెలిపారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక పర్యాటక రైలులో తమిళనాడు, కేరళలో ఉన్న దేవాలయాలు, పంచ ద్వారక, మహదేవ్, జ్యోతిర్లింగాలు దర్శించుకునే అవకాశం కలదన్నారు. ఈ యాత్రలో ఒక యాత్ర నవంబర్ 16వ తేదీన, ఇంకో యాత్ర 26వ తేదీన ప్రారంభం కానుందన్నారు. ఇండియన్ రైల్వే, మొదటి భారత్ గౌరవ్ రైలు, సౌత్ స్టార్ రైల్, అతిపెద్ద టూరిస్ట్ రైలు ఆపరేటర్ టూర్ టైమ్స్ ఈ యాత్ర చేపట్టిందన్నారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు ఐఆర్సీటీసీ వెబ్సైట్లో అందుబాటులో లేదన్నారు. రిజర్వేషన్ల కోసం టూర్ టైమ్స్ను నేరుగా 93550 21516 నెంబర్లో సంప్రదించాలన్నారు. ఆన్లైన్లో కూడా బుక్ చేసుకోవచ్చన్నారు. అందుకోసం %ఇఘ్.శిబతీఅవెం.అఅ% సందర్శించాలన్నారు. ఈ ప్యాకేజీలో భారతీయ రైల్వేల 33 శాతం సబ్సిడీ ఇమిడి ఉందన్నారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలులో హైదరాబాద్, వికారాబాద్ నుంచి పర్యాటకులు రైలు ఎక్కడానికి వీలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ రైలులో ఉన్న ప్రత్యేకతలు.. పబ్లిక్ అనౌన్స్మెంట్ ఎంటర్టైన్మెంట్ సిస్టమ్స్, ఆన్బోర్డ్ టూర్ మేనేజర్లు, కోచ్ సెక్యూరిటీ, ఆన్–బోర్డ్, ఆఫ్–బోర్డ్ లోనూ అపరిమిత దక్షిణ భారత భోజనం అందించబడుతుందని వివరించారు. ఈ ప్రత్యేక రైలులో ఒక ఫస్ట్ ఏసీ, మూడు సెకండ్ ఏసీ, ఐదు థర్డ్ ఏసీ, రెండు స్లీపర్, ఒక ప్యాంట్రీ కార్ ఉంటాయన్నారు. ఈ రైలు ఆరువందల యాభై మంది ప్రయాణికులు సామర్థ్యం కలిగి ఉందన్నారు. ఈ ప్యాకేజీలలో వసతి, సందర్శన, బస్సు, ట్రావెల్ ఇన్సూరెన్స్, మూడు పూటలా భోజనం, యాత్రికులు ఎల్టీసీ, ఎల్ఎఫ్సీ సౌకర్యాన్ని పొందవచ్చన్నారు.

## ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి: ఈడి (కోల్ మూవ్ మెంట్) మెంట్ బి.వెంకన్న



గండిపేట్, అక్టోబర్ 07(నిజం చేపుతాం): ఒక బోయవాడుగా అటవీ ప్రాంతంలో నివసిస్తూ ఆ తర్వాత రచయితగా, మహర్షిగా పరిణామం చెంది రామాయణ కావ్యాన్ని లోకానికి అందించిన వాల్మీకి మహర్షి లోకానికి ఆదర్శప్రాయుడని సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి.వెంకన్న పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం జరిగిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవంలో ఆయన తన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్, మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్ వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు

**- షాద్ నగర్ ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్**



కడ్తాల్ అక్టోబర్ 07 (నిజం చెపుతాం )భావి భారత పౌరులైన విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించడంతోపాటు వారిని ట్రాఫిక్ విధులలో భాగస్వామ్యం చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం కడ్తాల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నందు ఏసిపి ట్రాఫిక్ శంషాబాద్ పి నాగభూషణం షాద్నగర్ ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ట్రాఫిక్ నియమాలైన ఎడమ చేతి వైపు నడవడం హెల్మెట్ ధరించాలని తల్లిదండ్రులను ప్రోత్సహించటం, త్రాగి వాహనాలు నడపొద్దని తల్లిదండ్రులకు చెప్పాలని,మైనర్లు వాహనాలు నడుపుద్దని, తదితర అంశాలపై అవగాహన కల్పించి తదంతరం వారిని కడ్తాల్ జంక్షన్లో విద్యార్థులకు ట్రాఫిక్ విధులపై అవగాహన కల్పిస్తూ వారితో సిగ్నల్స్ ప్రాక్టీస్ చేపించి ట్రాఫిక్ ని ఎలా ఆపాలి తర్వాత జీబ్రా క్రాసింగ్ మీద పాదాచార్యులు వెళ్తున్నప్పుడు వాహనాలు నిల్పటం అదేవిధంగా విహెచ్ఎఫ్ సెట్ వాడకం వేగంగా ప్రయాణిస్తున్న వాహనాలను పై ట్యాబ్ ద్వారా ఫోటో తీసి చలాన్ జనరేట్ చేయటం లాంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణారెడ్డి మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## అమ్మాయిల చదువుకు అండగా ఉంటా

**- ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్..**




మాడ్గుల, అక్టోబర్ 07(నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామానికి చెందిన నాయిని సత్యనారాయణ దంపతుల కూతురు కావేరి ఇటీవల వెలువడిన ఎంబిబిఎస్ ఎంట్రన్స్ ఫలితాలలో హార్వత సాధించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉండడంతో కావేరి తండ్రి సత్యనారాయణ బిఆర్ఎస్ రాష్ట్ర నాయడు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తలకొండపల్లి తాజా మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ను సంప్రదించగా అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ఆడపిల్లలు ఉన్నత విద్యలో రాణించడం సంతోషకరమైన విషయమని ఆమె వైద్య విద్యకు తనవంతుగా 15 వేల ఆర్థిక సహాయాన్ని అనుచరుల ద్వారా అందజేసి చదువులో ముందుండే వారికి తమ వంతు ఆర్థిక సహాయం ఉంటుందని చెప్పారు. అందుకు విద్యార్థి కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దారమోని గణేష్,వీర బొమ్మ బుచ్చిబాబు,శేఖర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



కేశంపేట అక్టోబర్ 07(నిజం చెపుతాం) కేశంపేట్ మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్నేకోట యాదొజి అనారోగ్యంతో మృతిచెందడం పట్ల గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మానవతా దృక్పథంతో మృతుని కుటుంబ సభ్యులకు మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు ₹5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ కూడా ₹5,000 సహాయం చేశారు.మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలు యాదొజి కుటుంబానికి మానసిక ధైర్యం లభించాలని, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జగన్మోహన్ రెడ్డి, కర్నేకోట శ్రీనివాస్, కర్నేకోట బందులాల్, కర్నేకోట నరేష్, మహ్మద్, సత్యం గౌడ్, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నటుడు మోహన్ లాల్ ను ప్రశంసించిన భారత ఆర్మీ చీఫ్ జనరల్

తిరువనంతపురం: ఇటీవల దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్(ను మంగళవారం ఢిల్లీలో భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది(ప్రశంసించారు. టెరిటోరియల్ ఆర్మీ()లో లెఫ్టినెంట్ కల్నల్ అయిన మోహన్ లాల్, ఆర్మీ చీఫ్ నుండి ప్రశంసలు అందుకోవడం ఒక గౌరవం అని, గత 16 ఏళ్లుగా తాను భాగమైన సోదరభావం నుండి గొప్ప సంజ్ఞ అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం తర్వాత నటుడు మోహన్ లాల్ మీడియాతో మాట్లాడుతూ... సైన్యం కోసం, పౌరుల శ్రేయస్సు కోసం తాను చేయగలిగినదంతా చేస్తున్నానన్నారు. టెరిటోరియల్ ఆర్మీ బెటాలియన్లకు మరింత సామర్థ్యాన్ని ఎలా తీసుకురావాలో, దేశం కోసం ఏమి చేయవచ్చో కూడా తాను, ఆర్మీ చీఫ్ చర్చించినట్లు ఆయన వెల్లడించారు. కాబట్టి, ఇది ఒక చిన్న చర్య అని, రాబోయే కాలంలో మాకు పెద్ద ప్రణాళికలు ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. సాయుధ దళాల గురించి ఏవైనా సినిమాలు చేస్తారా అని అడిగినప్పుడు, మేజర్ రవి దర్శకత్వం వహించిన సైన్యం గురించి తాను చాలా సినిమాలు చేశానని, మరికొన్ని సినిమాలు చేయాలని యోచిస్తున్నామని మోహన్ లాల్ వివరించారు.

## హామీల వెనుక కాంగ్రెస్ బాకీలు - నర్సంపేటలో బిఆర్ఎస్ బాకీ కార్డు పంపిణీ "





**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత %డ% నర్సంపేట అభివృద్ధి ప్రదాత, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం...**

**- 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఆధ్వర్యంలో %-% "కాంగ్రెస్ బాకీ కార్డు" పంపిణీ కార్యక్రమం.**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 7(నిజం న్యూస్)నర్సంపేట మున్సిపాలిటీబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, నర్సంపేట అభివృద్ధి ప్రదాత, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆదేశానుసారం, 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం గారి ఆధ్వర్యంలో 1వ వార్డు ప్రతి ఇంటికి, ప్రతి గడపకు వెళ్లి "కాంగ్రెస్ బాకీ కార్డు" పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు వివరిస్తూ, మోసపూరిత హామీలను గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడిగితే, ప్రజలు కాంగ్రెస్ బాకీ కార్డు చూపించి "100 రోజుల్లో చేస్తాం" అన్న హామీలను ఏమయ్యాయో నిలదీయాలని కోరారు.ప్రజలు స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి మోసపోయామని, ఇప్పుడు మేము శాస్తి పొందుతున్నామన్న ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హయాంలో ప్రజలకు 420 హామీలు ఇచ్చి, ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని మండిపడ్డారు. కాలయాపన చేస్తూ ప్రజలను నరకయాతనకు గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వని అసమర్థత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని విమర్శించారు.వారు గుర్తు చేసిన ముఖ్యమైన హామీలు: ప్రతి మహిళకు నెలకు ₹2500 పెన్షన్, వృద్ధులకు ₹4000 పెన్షన్, దివ్యాంగులకు ₹6000 పెన్షన్, కళ్యాణలక్ష్మి కింద ₹1లక్షతో పాటు తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, ₹5 లక్షల విద్యా భరోసా కార్డు, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల వంటి హామీలు అన్నీ నెరవేరలేదని తెలిపారు.కావున కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత వహించాలని, ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ కోశాధికారి ఎర్రం మధు, 1వ వార్డు బిఆర్ఎస్ యూత్ నాయకులు కందకట్ల సతీష్, మానుక గణేష్, మొట్ల రఘు, ఎర్ర శ్రీకాంత్, పవన్, రాకేష్, నర్సంపేట బిఆర్ఎస్వి అధ్యక్షుడు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ తనిఖీ...

**- 150 సీసీ కెమెరాలతో సేఫ్ హుజూర్నగర్ ప్రాజెక్ట్.**
**- సీసీ కెమెరాలు జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం.**
**- సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, నేరాల నిరోధం కోసం ప్రతిష్ఠ ప్రణాళిక.**
**- సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు భాగస్వామ్యం కావాలి.**
**- కేసులు పెండింగ్ లేకుండా వేగంగా దర్యాప్తు.**
**- హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ తనిఖీ సందర్భంగా వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్**



హుజూర్ నగర్,అక్టోబర్07(నిజం చెపుతాం) జిల్లాలో పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ మరియు హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ముందుగా పోలీసు సిబ్బంది ఎస్పీ గారికి గౌరవ వందనంతో స్వాగతం తెలిపి పోలీస్ పరేడ్ నిర్వహించారు, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్పి నర్సింహ గారు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. సిబ్బంది యొక్క కవాతును మరియు చక్కని యూనిఫామ్, క్రమశిక్షణ, పోలీస్ పరికరాలను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ లలోగల సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను పరిశీలించినారు, హుజూర్నగర్ ను సేఫ్ టౌన్ ప్రాజెక్టుగా తీసుకున్నాం, సర్కిల్ పరిధిలో 150 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేసి పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. హుజూర్నగర్ సర్కిల్ పరిధిలోగల హుజూర్నగర్ టౌన్, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు, మఠంపల్లి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధి నుండి 50 కి పైగా సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రణాళిక చేశామని అన్నారు. దీని ద్వారా సర్కిల్ పరిధిలో మరియు హుజూర్నగర్ పట్టణ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, నేరాలు నిరోధించడం సులువు అవుతుందని, ప్రతి సీసీ కెమెరా 100 మంది సిబ్బంది నేత్రాలతో సమానమని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను త్వరితగతిన ఛేదించవచ్చు అని అన్నారు, ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమము మరియు కమ్యూనిటీ కార్యక్రమంలో ద్వారా పెద్ద ఎత్తున సీసీ కెమెరాలు ఏర్పాటుకి ప్రణాళిక తయారు చేసినట్లు వివరించారు. అత్యాధునికమైన ఈ సీసీ కెమెరాలు జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల కమాండ్ కంట్రోల్ సెంటర్ కు మరియు రాష్ట్ర కమాండ్ కంట్రోల్స్ సెంటర్లు అనుసంధానం చేయబడి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ మరియు సర్కిల్ కార్యాలయం యొక్క రికార్డ్ ని తనిఖీ చేసి కేసుల నమోదు దర్యాప్తు వేగంగా చేయాలని ఎక్కడ కూడా ఆలస్యం చేయవద్దని బాధితులకు వేగంగా పోలీసు సేవలు అందిస్తే ప్రజల్లో మరింత గౌరవం పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఫిర్యాదుని అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. కోర్టు విధులను పటిష్టంగా నిర్వహిస్తూ కేసుల్లో ఎక్కువ శిక్షలు వచ్చేలా కృషి చేయాలని కోరారు. సైబర్ మోసాలు జరగకుండా ప్రజలను చైతన్య పరచాలని, రోడ్డు ప్రమాదాల వల్ల ఎవరు మరణించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మహిళల రక్షణ విద్యార్థి నెల రక్షణలో నిరంతరం కృషి చేయాలి అని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, హుజూర్నగర్ ఎస్సై మోహన్ బాబు, మఠంపల్లి ఎస్సై బాబు, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్, గరిడేపల్లి ఎస్సై నరేష్, పాలకవీడు ఎస్సై కోటేష్, ఆర్ఎస్ఐ అశోక్, %జజ=దీ% సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్, %జజ% సందీప్, ఏఎస్ఐ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.త

## జడ్పీ సమావేశంలో కీలక అంశాలు ప్రస్తావించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

తూర్పుగోదావరి జిల్లా(అనపర్తి) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 7...నిజం చెపుతాం న్యూస్.కాకినాడలో జడ్పీ కార్యాలయంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశంలో పలు కీలక అంశాలు ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ...గత ప్రభుత్వ హయాంలో 8,480 కోట్ల వ్యయంతో 17 మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఒక ప్రతిపాదన తీసుకురావడం జరిగిందని,ఆనాడు రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఆర్థిక శాఖ కానీ, ఆర్థిక నిపుణులు కానీ, కేంద్ర ప్రభుత్వం గానీ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించడం జరిగిందని పేర్కొన్నారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు సేకరించడం సాధ్యం కాదని అందరు అభిప్రాయపడినా నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ అభిప్రాయాలను తోసిరాజని చెప్పి ఏ విధంగానైనా సాధించి తీరుతామని ముందుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. వీటి నిమిత్తం 3672 కోట్ల రూపాయలు నాబార్డు రుణం ఇప్పించిన అందులో 2185 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఏడు మెడికల్ కాలేజీలు పాక్షికంగా నిర్మించడం జరిగిందన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో వీటన్నిటిని ముందుకు తీసుకెళ్లాలంటే అదనంగా 8 వేల కోట్ల రూపాయలు కావలసి ఉండి అలాగే స్టాఫ్ మెయింటెనెన్స్ లకి 1500 కోట్ల రూపాయలు అవసరం అవుతుందన్నారు. పీపీపీ మోడల్ అనేది ఒక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే కాదని ఈ విధానం మొట్టమొదటిసారిగా గుజరాత్ రాష్ట్రంలో ప్రారంభమైందని,నరేంద్ర మోడీ గ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మెడికల్ కాలేజ్ లను ఆయన పి పి పి మోడల్ లో ముందుకు తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ తో పాటు నాలుగైదు రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం సూచనతో పీపీపీ మోడల్ లో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. మంగళగిరిలోఎయిమ్స్ ని 15 నెలల కాలంలో పూర్తి చేయడం జరిగింది కానీ మూడు సంవత్సరాల కాలంలో 17 మెడికల్ కాలేజ్ లను పూర్తి చేయలేకపోవడం జరిగిందని.నిధుల సమీకరణ సాధ్యం కాని పరిస్థితులలోనే పిపిపి మోడల్ లో మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భావించడం జరిగిందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల నిర్వహణ సీట్లు ఎంపిక మొత్తం ఇవన్నీ దేశం మొత్తం మీద మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలోనే జరుగుతుంది తప్ప ఎక్కడా ప్రైవేట్ వ్యక్తుల లేదా సంస్థల ఆధ్వర్యంలో జరగదని గుర్తు చేసారు.ఇలాంటి సంక్షేమాన్ని సామాన్య ప్రజానీకానికి అందిస్తూ, మరో పక్క అభివృద్ధిని అందిస్తూ, మరో పక్క సేవారంగంలో ఈ విధమైన సంస్కరణలు తీసుకురావడంతో ఒక సుపరిపాలనని అందిస్తూ నరేంద్ర మోడీ 11 సంవత్సరాల కాలం ఒక అమృత కాలమని అనడానికి ఇలాంటి జీఎస్టీ తగ్గింపు సంస్కరణలలో ఏ విధమైన మార్పులు తీసుకువస్తున్నాయో దేశ ప్రజానీకానికి తెలియజేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ కు ఉపయోగించే పరికరాలు గాని,ఇతర వైద్య సేవలు గాని వాటన్నిటికీ సంబంధించి 18% ఉన్న జీఎస్టీను జీరో % కు తగ్గించడం ద్వారా పెద్ద ఎత్తున రోగులకు ఉపశమనం కలిగించే చర్యలను నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇలాంటి కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగిందని కొనియాడారు. అదేవిధంగా అనేక రకమైన మెడికల్ కిట్స్ ఉన్నాయి ఆ మెడికల్ కిట్స్ అన్నింటిపై 12% ఉన్న జీఎస్టీని 5% తీసుకురావడం ద్వారా పెద్ద ఎత్తున ఇలాంటి ఉపయోగకరంగా ఉండేలా చేయడం జరిగిందని.అదేవిధంగా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి ఏదైతే భారతదేశం వ్యవసాయం ప్రాధాన్యత కలిగిన దేశం. రెండు సందర్భాలలో తన ప్రతిపాదనలతో అధికారులు ఏకీభవించినా అమలు మాత్రం జరుగలేదని ముఖ్యంగా కాకినాడ జిల్లా రైస్ మిల్లర్ల ఒత్తిడి వలనే ఇది జరగడం లేదని రైతులు సందేహం వ్యక్తం చేస్తున్నారన్నారు.. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత సి ఎం ఆర్ కొనుగోలు నిబంధనల విషయంలో పెదపూడి మండల రైతులు ఈ డిమాండ్ వ్యక్తం చేస్తూ వస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉండగా సీఎం చంద్రబాబు సైతం రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఎక్కడైనా అమ్ముకునే వెసులుబాటు కల్పిస్తామని పలు సభలలో తెలియజేసారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చినా కూడా రైతులకు అన్యాయం ఇంకా జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని సరిదిద్దవలసిన బాధ్యత అధికారులపై ఉందని. అందువలన రైతుల డిమాండ్ ని నెరవేర్చవలసిందిగా కోరుచున్నానని పేర్కొన్నారు.లేని పక్షంలో శాసనసభ్యుడిగా తాను రైతులకు బాసటగా నిలవడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.అనపర్తి నియోజకవర్గంలో ఉన్న అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాలు తూర్పుగోదావరి జిల్లాలోను, పెదపూడి మండలం కాకినాడ జిల్లాలోను ఉందని, పెదపూడి మండలం భౌగోళికంగా కాకినాడకు అతి దగ్గరగా ఉండటం వలన మండల ప్రజలందరూ తాము కాకినాడ జిల్లాలోనే ఉండటం వలన సౌకర్యవంతంగా ఉంటుందని గత కొన్నేళ్ళుగా ఆకాంక్షిస్తున్నారని,వారి ఆశలకు అనుగుణంగా గత ప్రభుత్వ హయాంలో కూటమి పార్టీలు పెదపూడి మండల ప్రజలకు మద్దతుగా నిలిచాయని కావున ఎట్టి పరిస్థితులలోను పెదపూడి మండలాన్ని కాకినాడ జిల్లాలోనే ఉంచవలసిందిగా కోరారు.ఇదే విషయంపై క్యాబినెట్ మంత్రులందరికీ తెలియజేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.



## వికలాంగుల పునరావాస, భవిత సెంటర్ ను సందర్శించిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 07 (నిజం చెపుతాం)మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న వికలాంగుల పునరావాస కేంద్రాన్ని మరియు భవిత సెంటర్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి వి రజని సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రాలలో ఉన్న సమస్యల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మానసిక, శారీరక వైకల్యం కలిగిన వారికి న్యాయపరమైన సమస్యలు ఏర్పడినప్పుడు సంస్థ నుండి ఉచిత న్యాయ సేవలు అందిస్తామని తెలియజేశారు కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీదేవి, రఘు మరియు భవిత సెంటర్ కోఆర్డినేటర్ ఉమాదేవి పాల్గొన్నారు.భవిత సెంటర్ పిల్లలతో సంభాషిస్తున్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి వి రజని.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించిన నాగర్ కర్నూల్ జిల్లా - మండలం శ్రీపురం గ్రామానికి చెందిన నరేష్.




నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ, వాటన్నింటినీ దాటుకుంటూ ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో విద్యను అభ్యసిస్తూ హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయం వరకు తన విద్యను కొనసాగించాడు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో తెలుగు సాహిత్యంలో పీజీ 9.71 %జుత్రూ% తో పూర్తి చేసి ప్రాచీన తెలుగు సాహిత్యం విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన నరేష్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ,డాక్టర్ కృష్ణ ఎల్లా (భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్) మరియు వైస్ ఛాన్సలర్ బిజె రావు మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజానికి అంగన్వాడీ అడుగులు..





మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 07 (నిజం న్యూస్) "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నానుడిని నిజం చేసే సంకల్పంతో, మరిపెడ ఉల్లేపల్లి ప్రాజెక్టు పరిధిలోని ధర్మారం తండా గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ 15న ప్రారంభమైన ఈ చైతన్య యాత్ర అక్టోబర్ 10 వరకు జరగనుండగా, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ధ్యేయంగా అంగన్వాడీ సిబ్బంది అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మరియు ఆరేళ్లలోపు చిన్నారుల తల్లులకు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను విడమరిచి చెబుతున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో, మన పెరటి తోటలలో, స్థానికంగా చవకగా లభించే ఆకుకూరలు, కూరగాయలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని ఎలా సొంతం చేసుకోవచ్చో అధికారులు సోదాహరణంగా వివరించారు. తక్కువ ఖర్చుతో అద్భుతమైన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల గురించి తెలియజేస్తూ, ఆరోగ్య సాధనకి పౌష్టికాహారమే పటిష్టమైన పునాది అని స్పష్టం చేశారు. అనంతరం, పోషణ మాసం లక్ష్య సాధనకు కట్టుబడి ఉంటామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ వేడుకలలో భాగంగా ఆరు నెలలు నిండిన ఒక బాలునికి అన్నప్రాశన వేడుకను నిర్వహించడం ఒక మధురమైన ఘట్టంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ ఎల్లమ్మ, ఏసిడిపిఓ తేజావత్ కళ్యాణి, సూపర్వైజర్ పద్మ, అంగన్వాడీ ఉపాధ్యాయులు శాంతి, లీలాబాయి, సుశీల, రోజా, నాగచంద్ర, భగవతి, ధరమ్ సోత్ పద్మ, గ్రామ పెద్దలు, వివో అధ్యక్షురాలు, మరియు పెద్ద సంఖ్యలో గర్భిణీలు, బాలింతలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డితో బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీరామ్ భేటీ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్, 7.నిజం చెపుతాం న్యూస్... బీజేపీ యువమోర్చా రాష్ట్ర నూతన అధ్యక్షుడు సునీల్ రెడ్డిని మంగళవారం రాజమండ్రి పర్యటనకు వచ్చారు. ఈ నేపథ్యంలో కె. గంగవరం మండలం బీజేపీ యువమోర్చ అధ్యక్షుడు పి. శ్రీరామ్ మణికంఠ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. కె. గంగవరం మండలంలో బిజెపిని మరింత బలోపేతం చేయాలనీ సునీల్ రెడ్డి తనకు సూచించారని మణికంఠ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సునీల్ రెడ్డిని మణికంఠ, ఈశ్వర్ గౌడ్, కళ్యాణ్, సూర్య గంగాధర్ ఆత్మీయంగా సత్కరించారు.




# తూర్పుతిరుమల బలభద్రపురంలో శివాలయ మహా ప్రతిష్ఠ మహోత్సవానికి ఘన సన్నాహాలు

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి (రత్నరెడ్డి )అక్టోబర్ 07తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని తూర్పు తిరుమలగా పేరుగాంచిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించబడిన శివాలయం నందు శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగసహిత శ్రీ అష్టాదశ శక్తి పీఠ దేవతా సహిత పరివార దేవత విగ్రహ మహాప్రతిష్ఠ మహోత్సవం అక్టోబర్ 9 నుండి 13 వరకు భక్తి శ్రద్ధలతో నిర్వహించడానికి ఘన సన్నాహాలు జరుగుచున్నవి.అక్టోబర్ 13వ తేదీ ఉదయం 8:56 శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ సహిత, శ్రీ అష్టాదశ శక్తిపీఠ దేవతా సహిత, విద్యా గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర, కాలభైరవ, జయ విజయ, నందీశ్వర, చండేశ్వర,మేధా దక్షిణామూర్తి, నవగ్రహ, ధ్వజస్తంభశికర విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరుగనుంది.మహోత్సవ కార్యక్రమములు 09-10-2025 గురువారంనుండి 13-10-2025 సోమవారం వరకు నీలాదివాసం,పాలాదివాసం,ధాన్యాదివాసం,పుష్పాదివాసం,వస్త్రా దివాసంహోమములు, పూజా కార్యక్రమములు జరుగును,ఈ పవిత్ర మహోత్సవం బ్రహ్మశ్రీ మిక్కిలి దుర్గయ్య శాస్త్రి (పెద్దాడ) ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ మహంకాళి వెంకటరమణ శాస్త్రి (పెద్దబాబు) వేద పండితులు జరపనున్నారు.ప్రతిష్ట అనంతరం అర్చన, అభిషేకం, మరియు అన్నదానం కార్యక్రమాలు ఉదయం 11 గంటల నుంచి ప్రారంభం కానున్నదని,భక్తులందరిని ఈ పుణ్య మహోత్సవంలో పాలుపంచుకొని, స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి,స్వామివారి దివ్య అనుగ్రహం పొందాలని కమిటీ వారు కోరుచున్నారు



# ఆరాచకాన్ని ప్రోత్సాహిస్తున్న జనసేన నాయకులు..

**- స్వంత పార్టీ నాయకుల చేతుల్లోనే పరాభవం ఎదుర్కొంటున్న వీరమహిళలు..**
**- కోపల్లి కోరారి సత్య పై ఎస్పీ కి పిర్యాదు..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో(రామరాజు) అక్టోబర్ 7 :-
న్యాయం కోసం కృషి చేసే వారే నేటి పరిస్థితుల్లో నిందితులుగా మారుతున్నారు. ప్రజా సమస్యలు ఎత్తిచూపి, బాధితులకు అండగా నిలుస్తే "ఆరాచకం" అంటూ విమర్శల వర్షం కురుస్తోంది. ఇటువంటి పరిస్థితులను ఇప్పుడు కాకినాడలోని జనసేన పార్టీకి చెందిన వీరమహిళలు ఎదుర్కొంటున్నారు.జనసేన పార్టీ 19వ డివిజన్ ఇన్‌చార్జ్ బొట్టు లీలా ఆవేదన వ్యక్తం చేస్తూతాము పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుంటే,తమ స్వంత పార్టీ నాయకులే అడ్డుపడుతున్నారని. ఇది నిరాశకు గురిచేస్తోందని ఆమె ఆక్రోధన వ్యక్తం చేసారుఇటీవల జరిగిన కోపల్లి కోరారి సత్య %-% కారం సత్యవతి వ్యవహారం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందని తెలిపారుబ్యాంకు తనఖాలో ఉన్న ఇంటిని అద్దెకు ఇచ్చి, నాలుగు లక్షల నగదు తీసుకున్నప్పటికీ, మోసపూరిత ఒప్పందంతో బాధితురాలు కారం సుబ్బలక్ష్మి ని తప్పు పట్టే ప్రయత్నం చేసిన ఘటనలో బాధితురాలు న్యాయం కోసం జనసేన వీరమహిళలను ఆశ్రయించిందని పేర్కొన్నారు. బాధిత రాలు దళిత గిరిజన మహిళ కావడం తో వీరమహిళలు ముందుకు వచ్చి పోలీసు కేసులు నమోదు చేయించగా, అటు కొందరు స్వంత పార్టీ నాయకులు మోసగాళ్లు పక్షాన నిలుస్తూ వీరమహిళలను మానసికంగా వేధిస్తున్నారని బొట్టు లీలా ఆరోపిస్తున్నారు.ఎస్పీని కలిసి పిర్యాదు చేయడంతో పోలీసు శాఖ స్పందించి చర్యలు ప్రారంభించిందని, ఎస్పీ హామీ ఇచారని ఆమె తెలిపార. జనసేన పార్టీ స్థాపన నుంచే పవన్ కళ్యాణ్ "న్యాయం, ప్రజాస్వామ్యం, బాధితుల పక్షాన నిలబడటం" అనే సూత్రాలను ప్రధానంగా ఉంచారు. కానీ ఇప్పుడు అదే సూత్రాలను ఆచరిస్తున్న క్షేత్రస్థాయి మహిళా నాయకులు, కార్యకర్తలు స్వంత పార్టీలోనే అణచివేతకు గురవుతున్నారనే వాస్తవం ఆందోళన కలిగిస్తోందని బొట్టు లీలా తెలిపారు.పార్టీకి అంకితభావంతో పనిచేసిన ఈ మహిళలు ఇప్పుడు పార్టీ లోపలే పరాయి బలహీనులు గా మారడం, జనసేన భవిష్యత్తుకు సవాల్‌గా మారుతోందని,న్యాయం కోరేవారిని మద్దతు ఇవ్వకుండా, వారిని నిరుత్సాహపరిస్తే ు జనసేన ఆత్మ, ఆవేశం రెండూ దెబ్బతింటాయని హేచ్చరించారు. .భవిష్యత్ ప్రశ్నర్థకంగా మారుతుందని పదవులు అనుభవిస్తున్న వలస పక్షులు అందిన కాడికి మూట గట్టుకుని ఎగిరి పోతాయానే నగ్న సత్యం ఆవిష్కరణ అవుతుందని వీరమహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బోడపాటి మరియ, పలువురు గిరిజన యువకులు, మహిళలు పాల్గొన్నారు.



# ఉత్తమ అంతర్జాతీయ ఉపాధ్యాయురాయులుగా గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్.

హుజూర్ నగర్, అక్టోబర్ 7, నిజం చెపుతాం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, డా. జే. ప్రసన్న కుమారి, ప్రిన్సిపాల్, తెలంగాణ మోడల్ స్కూల్, గడ్డిపల్లి (సూర్యాపేట జిల్లా) గ్లోబల్ జ్ఞాన్ అకాడమీ, కడప ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.మొత్తం 1390 దరఖాస్తులలో నుండి 20 మంది ఉపాధ్యాయులను తుది జాబితాకు ఎంపిక చేశారు. వారిలో జ్యూరీ ఎంపిక చేసిన టాప్ 10 మంది ఉత్తమ ఉపాధ్యాయులలో డా. ప్రసన్న కుమారి కూడా ఉన్నారు.తన ఆవిష్కరణాత్మక బోధనా విధానాలు, విద్యా నాయకత్వం, విద్యార్థి కేంద్రిత అభ్యాసంపై కట్టుబాటు కారణంగా ఈ అంతర్జాతీయ గుర్తింపు లభించింది.ఈ అవార్డు తెలంగాణ మోడల్ స్కూళ్లకు మరియు సూర్యాపేట జిల్లా విద్యా వర్గాలకు గర్వకారణంగా నిలిచింద



## అక్రమంగా రవాణా ఇసుక కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు ఎస్సై శివకుమార్

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం చెపుతాం అక్టోబర్ 7మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా మహమ్మద్ నగర్ గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్ ను నిజాంసాగర్ పోలీస్ సిబ్బంది అర్ధరాత్రి ట్రాక్టర్ ను పట్టుకొని నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది మరియు ట్రాక్టర్ డ్రైవర్ ను ఓనర్ ను వీరి మీద నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ కేసు నమోదు చేయడం జరిగింది మరియు ఉమ్మడి నిజాంసాగర్ మండల కేంద్రంలో ఏ అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు



# బీసీ రిజర్వేషన్లపై సుప్రీం తీర్పు హర్షదాయకం

**- నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడుపంజాల జై హింద్ గౌడ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 7 ( నిజం చెపుతాం)
తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా గోపాలరెడ్డి వేసిన కేసును సుప్రీంకోర్టు కొట్టి వేస్తూ ఇచ్చిన తీర్పుపై, నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జై హింద్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా ఆధిపత్య- పెత్తందారీ వర్గాలచేఅణచివేత-పీడన-దోపిడీలకు గురవుతూ,అన్ని రంగాలలో-అన్ని విధాల వెనుకకు నెట్టబడ్డ బీసీల రిజర్వేషన్లకు ఏ ఒక్కరు అడ్డు పడొద్దన్నారు. అలా అడ్డుపడితే తోటి సోదరులైన బీసీల నోటి కాడ కూడు లాక్కొని, వారినిఅవమానపరిచినట్లేనన్నారు స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్-9 కు రాజ్యాంగపరంగా-చట్టపరంగా- న్యాయపరంగా బలమైన ఆధారాలు ఉన్నాయన్నారు. రాజ్యాంగం లోని 243 డి-6 ప్రకరణం ప్రకారం,స్థానిక రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. అలాగే తెలంగాణ ఉభయ చట్ట సభలు,బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి,చట్టబద్ధం చేశాయన్నారు గతంలో సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్నప్పటికీ, సక్రమంగా బీసీల సమగ్ర కుల గణన నిర్వహించి,జనాభా లెక్కల తో ఖచ్చితమైన"ఎంపరికల్ డేటా" ఉంటే,దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచుకోవచ్చని తీర్పు చెప్పిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆ విధంగానే డెడికేషన్ కమిషన్ ద్వారా చట్టబద్ధంగా బీసీ కులాల జనాభా లెక్కలు తేల్చిందన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్-9 ద్వారా కేటాయించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు ఆటంకాలన్నీ తొలగి, చట్టబద్ధంగా నిర్వహించుకునేందుకు మార్గం సుగమమైనట్లే నన్నారు. పైగా అగ్రకుల పేదలకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన 10 శాతం ఈ. డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లతోనే 50 శాతం పరిమితి మించిపోయిందని, 42 శాతం బీసీల స్థానిక రిజర్వేషన్లకు కూడా,ఆ పరిమితి ఎట్టి పరిస్థితులలోనూ ఆటంకం కాదని తాము భావిస్తున్నామన్నారు. గతంలో మండల్ కమిషన్ అమలప్పుడు జరిగిన హింస- విధ్వంసకాండను దృష్టిలో పెట్టుకుని,ఆధిపత్య- పెత్తందారీ వర్గాలు ఈనాటి బిసి రిజర్వేషన్లను వ్యతిరేకించి, సమాజంలో శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టొద్దని జైహింద్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రోత్సాహక ప్రైవేట్ స్కాలర్షిప్ ల పంపిణీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 7 ( నిజం చెపుతాం )స్థానిక ఉప్పల్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో సమర్ధన్ ఫౌండేషన్ , గుంటూరు వారు అందచేసిన లక్షా పదిహేను వేల రూపాయలు ప్రోత్సాహక స్కాలర్షిప్స్ ని విద్యార్థులకు పంపిణీచేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రైవేట్ స్కాలర్షిప్స్ ని పొందినందుకు అభినందనలు తెలియజేశారు స్కాలర్షిప్స్ ని సబ్జెక్టులలో పాసైన విద్యార్థులకు మాత్రమే మంజూరు చేశారని కాబట్టి అందరు విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో అన్ని సెమిస్టర్లలో కచ్చితంగా పాస్ అయితే చాలా స్వచ్ఛంద సేవా సంస్థలు స్కాలర్షిప్ ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయని తెలియజేశారు. స్కాలర్షిప్ సమన్వయకర్త డాక్టర్ జి తిరుపతి మాట్లాడుతూ స్కాలర్షిప్ పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు లేని వారిని పేదవారిని ప్రతి విద్యార్థికి ట్యూషన్ ఫీజు ఎగ్జామ్స్ ఎగ్జామినేషన్ ఫీజు అడ్మిషన్ ఫీజు కలుపుకొని మొత్తంగా ₹ 11700 /-సమర్ధన్ ఫౌండేషన్ వారు అందజేశారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. మిగతా వారు కూడా ఈ సంవత్సరం మంజూరయ్యే స్కాలర్షిప్స్ లకు దరఖాస్తు చేసుకోవాలని తప్పకుండా మెరిటేరియస్ విద్యార్థులకు సంస్థ సహకారం అందిస్తుందని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రసాద్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఆధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ రాజశ్రీ విశ్వనాథ్ కుమార్ గీత విజయ్ కుమార్ డాక్టర్ శ్రీనివాసరావు డాక్టర్ సాగర్ .అనుష అనే శ్రీలత అరుణ సూర్య పాల్గొన్నారు



# చల్లపల్లి డివిజన్లో అభివృద్ధి పనులను పరిశీలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 7( నిజం చెపుతాం )చర్లపల్లి డివిజన్ పరిధిలోని బియన్ రెడ్డి నగర్ ఈసీ నగర్ వి ఆర్ కాలని కి సీసీ రోడ్డు నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోటి రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బియన్ రెడ్డి నగర్ లో కాలనీ వాసుల తో కలిసి పనులను పర్యవేక్షించడం జరిగింది ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి డివిజన్ కి అధిక నిధులను మంజూరు చేయడం జరిగింది అని ఎప్పటికప్పుడు డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బియన్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు దామోదర్ చారి, సుభాస్, నవీన్, సత్యనారాయణ, మూర్తి, బిక్షపతి, రంజిత్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ దప్పు గిరి బాబు బొడుగ రాజు కొల నరేష్ వేణు గోపాల్ రెడ్డి, కొమ్ము రమేశ్, బాలరాజు కోటేశ్ నయీం రెడ్డి నాయక్ రాజు ఆంజనేయులు, లోక్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# 1 కోటి 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి కార్పోరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 7( నిజం చెపుతాం )అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్లో ఇందిరానగర్ సీతారామ కాలనీ సాయిరాం నగర్ కాలనీ రాఘవేంద్ర నగర్ కాలనీలో 1 కోటి 20 లక్షల రూపాయల సిసి రోడ్ల పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది .అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నా యని డివిజన్లోని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దశలవారీగా ఒక ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని ప్రతినిత్యం ప్రజలతో మమేకమై పనులు చేస్తున్నారని వారిని అభినందించారు అదేవిధంగా డివిజన్లో సుమారు 80% పనులు పూర్తి అయినాయని మిగతా 20 శాతం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లో కార్పొరేటర్ ఎలక్షన్లో ఎమ్మెల్యే ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని డివిజన్ కి పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలు కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# తప్పుడు కుల ధృవీకరణ పత్రాలపై సమగ్ర విచారణ చేయాలి

**- క్రైస్తులుగా మతం ఆచరించి ఎస్సీ, బీసీ లుగా తప్పుడు కుల పత్రాలు..**
**%-%ఏవో జయసుధకు వినతి అందించిన కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబరు 07 ( నిజం చెపుతాం)జిల్లా జరగబోయే స్థానిక ఎన్నికలల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయు అభ్యర్థు కొందరు ఎన్నికల షెడ్యూల్ ప్రకటింపబడినప్పటి నుండి మరియు అంతకు ముందు నుండి క్రిస్టియన్స్, కన్వర్టెడ్ క్రిస్టియన్స్ మరియు కన్వర్టెడ్ ముస్లింలు తమను తాము ఎస్సీలుగా, బీసీలుగా ఆచరిస్తున్నట్లు దొంగ సర్టిఫికెట్లు తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారనిసోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ఏవో జయసుధకు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ అడ్వకేట్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలల్లో తప్పుడు కుల సర్టిఫికెట్ తీసుకొని ప్రభుత్వ అధికారులను ఎలక్షన్ కమిషన్ ను తప్పుదోవ పట్టించి ఎన్నికల్లో పోటీ చేయని ప్రయత్నం చేస్తున్నారని , వీరికి కొన్ని రాజకీయ పార్టీలు వత్తాసు పలికి తమ అభ్యర్థులుగా ప్రకటింపజేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని





# డ్యూడ్ నుంచి సింగారి సింగిల్

తమిళ యువ నటుడు ప్రదీప్ రంగనాథన్, 'ప్రేమలు' ఫేం మమిత బైజు జంటగా మైత్రి మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'డ్యూడ్. మూవీకి సంబంధించి తాజా థర్డ్ సింగిల్ విడుదలైంది. 'సింగారి పేరుతో విడుదలైన ఈ పాట శ్రోతలను ఆకర్షిస్తున్నది. వరుస బ్లాక్బస్టర్లతో దూసుకుపోతున్న ప్రదీప్ రంగనాథన్ నటిస్తున్న ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ స్వరపరిచి ఆలపించిన 'సింగారి' సాంగ్‌కు రామజోగయ్య శాస్త్రి ఆకట్టుకునే సాహిత్యం అందించారు. ఇప్పటికే 'బూమ్ బూమ్', 'బాగుండు పో' పాటలతో చార్ట్ బస్టర్ హిట్లను అందుకున్న సాయి అభ్యంకర్..




ఎనర్జిటిక్ బీట్స్, క్యాచీ లిరిక్స్తో కూడిన ఈ కొత్త ఫన్ ట్రాక్తో యువతలో మరింత క్రేజ్ సంపాదించుకున్నారు. ప్రదీప్ కామెడీ టైమింగ్, శరత్ కుమార్ నటన, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నది. ఈ భారీ బడ్జెట్ మూవీ ఈనెల 17న దీపావళి కానుకగా తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కానుంది.

## ఈ నెలలోనే షూటింగ్

ఆరోగ్య సమస్యల కారణంగా కొంతకాలం నటనకు దూరంగా ఉన్న సమంత మళ్లీ ఇప్పుడు ఇండస్ట్రీలో యాక్టివ్‌గా ఉంటున్న సంగతి తెలిసిందే. నిరుడు 'సిటాడెల్: హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌తో తనలోని యాక్షన్ యాంగిల్‌ను చూపిన ఈ భామ ఇటీవల తన సొంత ప్రొడక్షన్ ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్‌లో రూపొందించిన 'శుభం'తో అతిథి పాత్రలో కనిపించింది. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' ప్రాజెక్టులో నటిస్తోంది.ఇదిలా ఉండగా సమంత తాజాగా ఇన్‌స్టా ఫాలోవర్స్‌తో ముచ్చటించింది. ఈ సందర్భంగా ఆమె గత ఏడాది తన పుట్టినరోజున ప్రకటించిన 'మా ఇంటి బంగారం' సినిమా గురించి ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. 'మీ అప్‌కమింగ్ ప్రాజెక్టు ఏంటి?' అని ఓ అభిమాని అడగ్గా.. 'మా ఇంటి బంగారం' అని తెలిపింది.

# సైకో మైథలాజికల్ థ్రిల్లర్ అరి




వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయికుమార్, శ్రీ కాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'అరి'. ఈ చిత్రానికి 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. 'పేపర్ బాయ్' చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చు కున్న జయశంకర్ వంగ దర్శకత్వంలో ఈ సినిమా రూపొం దుతోంది. ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, శేషురెడ్డి మారంరెడ్డి, డాక్టర్ తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఏషియన్ సురేశ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10న వరల్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఆదివారం ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. సైకలాజికల్, మైథలాజికల్ ఎలిమెంట్స్ కలిసి ఓ డిఫరెంట్ థ్రిల్లర్ మూవీగా 'అరి' ఉండబోతున్నట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ఒక లైబ్రరీ, అక్కడ రివీల్ అయ్యే ఏడు జీవితాలను ఆసక్తికరంగా చూపించారు. భూలోకంలో జన్మించాలని శ్రీకృష్ణుడు సంకల్పించగానే ఆ విషయం స్వర్గలోకంలో తెలిసి ఆరుగురు దేవతలు తమనూ భూలోకం తీసుకెళ్లమని శ్రీకృష్ణుడిని వేడుకున్నారు. అవే అరిషడ్వర్గాలు.. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు..' అనే డైలాగ్ తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఇక్కడ అందరి కోర్కెలు తీర్చబడును అని ఓ యూనివర్సిటీ లైబ్రరీ నుంచి వెలువడిన ప్రకటన చూసి సినిమాలోని ప్రధాన పాత్రధారులు వచ్చి తమ కోర్కెలు చెబు తుంటారు. ఈ ప్రపంచంలో మనషులందరిలో ఉండే అరిషడ్వర్గాలకు వారి కోర్కెలు ప్రతీకలుగా కనిపిస్తాయి. ఈ పాత్రధారుల నేపథ్యం ఏంటి?.. అం దరి కోర్కెలు తీర్చే బాధ్యతను తీసుకున్నది ఎవరు?.. ఎం దుకు? తన దగ్గరకు వచ్చే వారికి ఆయ న ఇచ్చే టాస్క్ ఏం టి? అనేదే సినిమా. 'పరిత్రాణాయ సాధూనాం..' అనే భగవద్గీత శ్లోకంతో ట్రైలర్ పూర్తవుతుంది.

## చెన్నై వేదికగా తారల రీయూనియన్

చెన్నై వేదికగా శనివారం దక్షిణాది చలన చిత్ర పరిశ్రమ '80స్' స్టార్స్ రీయూనియన్' జరిగింది. దశాబ్దాల నుంచి సినీ రంగంలో ఉంటూ స్టార్స్‌గా ఎదిగిన చిరంజీవి, వెంకటేష్, జాకీ ష్రాఫ్, శరత్‌కుమార్, రాజ్‌కుమార్ సేతుపతి, శ్రీప్రియ, నదియా, రాధ, సుహాసిని, రమ్యకృష్ణ, జయసుధ, సుమలత, రెహమాన్, ఖుష్బూ, భాగ్యరాజ్, పూర్ణిమ భాగ్యరాజ్, లిస్సీ, నరేష్, సురేష్, శోభన, మేనక, రేవతి, ప్రభు, జయరాం, అశ్వతీ జయరామ్, సరిత, బాను చందర్, మీనా, లత, స్వప్న, జయశ్రీ రీయూనియన్‌లో భాగస్వాములయ్యారు. రాజ్‌కుమార్ సేతుపతి, శ్రీప్రియ దంపతులు తారలకు ఆతిథ్యమిచ్చారు. లిస్సీ లక్ష్మి, పూర్ణిమ భగ్యరాజ్, ఖుష్బూ సుందర్, సుహాసిని మణిరత్నం కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. తారలందరికీ ఈ ఈవెంట్ మరపురాని ఉద్వేగభరిత జ్ఞాపకంగా నిలిచింది.



# నాగార్జున 100వ చిత్రం టైటిల్ ఇదే!



అక్కినేని నాగార్జున ఇటీవల విడుదలైన 'కుబేర', 'కూలి' చిత్రాల్లో తన నటనతో మెప్పించారాయ. ఈ టాలీవుడ్ కింగ్ కెరీర్‌లో ఇప్పుడొక ప్రత్యేక మైలురాయిని చేరుకుంది. అదే 'కింగ్100'. అంటే నాగార్జున తన వందో సినిమాను పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ప్రాజెక్టు గురించి ఆసక్తికర వార్తలు కొంతకాలంగా వినవస్తున్నాయి. తనకు కలిసివచ్చిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ కథను ఓకే చేసిన కింగ్ నాగార్జున ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలను తమిళ్ డైరెక్టర్ రా.కార్తీక్‌కు అప్పగించారు. కథకు తగ్గట్టుగానే ఇందులో నాగ్ సరసన ఏకంగా ముగ్గరు భామలు ఆడిపాడనున్నారని టాక్. తాజాగా ఈ మూవీ టైటిల్ గురించి పరిశ్రమ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఈ సినిమాకు 'లాటరీ కింగ్' అనే టైటిల్‌ను ఖరారు చేశారని సమాచారం



## నా గుండె గాలిపటమల్లే ఎగరేశావే..

రవితేజ, శ్రీలీల జంటగా నటిస్తున్న తాజాచిత్రం 'మాస్ జాతర'. భాను బోగవరపు దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తు న్నా రు. ఈ సినిమా అక్టోబర్ 31న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో టీమ్ ప్రమోషన్స్‌లో జోరు పెంచేసింది. ఇందులో భాగంగా తాజాగా ఈ సినిమా నుంచి 'హుడియో హుడియో' అనే ఓ మెలోడీ సాంగ్ ప్రోమోను రిలీజ్ చేశారు.'నా గుండె గాలిపటమల్లే ఎగరేశావే.. నీ చుట్టూపక్కల తిరిగేలా గిరి గీశావే.. నా కంటి రెమ్మల్లో కలలకు ఎర వేశావే.. నీ కంటిచూపుల్తో కలలను ఉరి తీశావే..' అంటూ సాగుతున్న ఈ సాంగ్ ప్రోమో శ్రోతల హృదయాలను రంజింపజేస్తోంది. ఈ పాటకు దేవ్ సాహిత్యం అందించగా భీమ్స్ సిసిరోలియో స్వరపరుస్తూ హేశం అబ్దుల్ వాహద్‌తో కలిసి పాడారు. పూర్తి గీతం ఈ నెల 8న విడుదల కానుంది. ఈ చిత్రానికి మాటలు: నందు సవిరిగానబీ డీవోపీ: విధు అయ్యన్నబీ ఎడిటింగ్: నవీన్ నూలిబీ ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగాల.